



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 315, పేజీలు - 08

శుక్రవారం, ఏప్రిల్ 4, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati





## ట్రంప్ సుంకాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలి

- రాహుల్ గాంధీ

2లో..



## కంచ గచ్చిబౌలి భూములపై ప్రభుత్వ కీలక నిర్ణయం

- సంప్రదింపులకు కమిటీ ఏర్పాటు

2లో..



## థాయ్ లో ప్రధాని మోదీకి విశిష్ట కానుక



2లో..

# సీఎంకు స్వీయ నియంత్రణ లేదా?

## - రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు చురుకులు

- కోర్టు విచారణలో ఉన్న అంశంపై వ్యాఖ్యలు చేయడమేంటని ఫైర్
- బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తికి సంయమనం అవసరమని హితవు
- ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణలో జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం
- పార్టీ ఫిరాయింపుల పిటిషన్లపై తీర్పు రిజర్వ్



**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో విచారణ ముగించిన సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, పార్టీ ఫిరాయింపుల చట్టం కింద చర్యలు తీసుకునేలా ఆదేశించాలని బీఆర్ఎస్ పిటిషన్ వేసింది. దీనిపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ కేసును అసెంబ్లీ కార్యదర్శి తరఫున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తే బీఆర్ఎస్ తరఫున ఆర్యమా సుందరం వాదించారు. వాదనలు వినిపించే సందర్భంలో ముఖ్యమంత్రిపై, స్పీకర్ ఛాంబర్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 8 వారాల్లో నిర్ణయం తీసుకునేలా తీర్పు ఇవ్వాలని బీఆర్ఎస్ అడ్వకేట్ విజ్ఞప్తి చేస్తే అలా స్పీకర్‌ను డిక్టేట్ చేసేలా తీర్పులు లేవని సింఘ్వీ తెలిపారు. దీంతో బెంచ్ కలుగజేసుకొని అసలు రీజనబుల్ టైం అంటే ఎంత అని ప్రశ్నించింది. 2028 జనవరి-ఫిబ్రవరి వరకు ఎదురు చూడాలా అని నిలదీసింది. న్యాయబద్ధంగా నిర్ణయం తీసుకోవాలని తాము ఆశిస్తున్నామని అన్నారు. వాస్తవరంగా ఈ పిటిషన్లపై ఓ నిర్ణయం తీసుకునేందుకు ఎంత సమయం కావాలని సింఘ్వీని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఆరు నెలలు టైం కావాలని ఆయన సమాధానం ఇచ్చారు. ఇప్పటికే ఏడాది దాటిందని ఇంకా మరో ఆరునెలలు ఎలా అడుగుతారని జస్టిస్ గవాయ్ అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికీ కోర్టులు జోక్యం చేసుకునే సమయం రాలేదా అని ప్రశ్నించారు. నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌పై ఒత్తిడి తెస్తున్నారని సంఘ్వీ అభిప్రాయపడ్డారు. అదే టైంలో మొన్నటి బడ్జెట్ సమావేశాల్లో రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్‌ను బీఆర్ఎస్ తరపు లాయర్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఉపఎన్నికలు రాబోవని సీఎం ఎలా చెబుతారని వివరించారు. ఇలా మాట్లడిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందని ఎలా భావించాలని ఆందోళన

2లో..

## కొత్త అవకాశాలను అధ్యయనం చేస్తున్నాం

### - అమెరికా టారిఫ్లపై భారత్ కీలక ప్రకటన



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** అమెరికా దేశాధ్యక్షుడిగా పాలన పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు పరస్పర సుంకాలు విధిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఈ అంశంపై భారత వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం స్పందించింది. డొనాల్డ్ ట్రంప్ విధించిన 27 శాతం సుంకాల

2లో..

## సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తాం

### - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు గురువారం రోజున కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అక్కడ జరుగుతున్న అన్ని రకాల అభివృద్ధి కార్యకలాపాలను నిలిపివేయాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే సుప్రీం కోర్టు ఆదేశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తామని తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం కోరిన సమాచారాన్ని

2లో..

## ఆ 400 ఎకరాలు ఎవరూ కొనొద్దు

### - మేము అధికారంలోకి రాగానే ఎకో పార్క్‌గా మారుస్తాం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఆ 400 ఎకరాల భూమిని అతిపెద్ద ఎకో పార్క్ లాగా మారుస్తామని అన్నారు. ఇది తమ పార్టీ నిర్ణయమని ప్రకటించారు. కేటీఆర్ గురువారం రోజున తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ బ్రోకర్ మాదిరిగా పనిచేస్తుందని ఆరోపించారు. మూడేళ్లలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కంచ గచ్చిబౌలి ఆ 400 ఎకరాలను అతిపెద్ద ఎకో పార్క్‌గా మారుస్తామని చెప్పారు. ఇది బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరే బిస్కెట్లకు ఆశపడి ఆ 400 ఎకరాల భూమిలో ఎవరు ఇంచు కొనుకున్నా తిరిగి వెనక్కి తీసుకుంటామని అన్నారు. ఈ విషయం ముందే చెబుతున్నామని తెలిపారు. అద్భుతమైన ఎకో పార్క్‌ను హైదరాబాద్ ప్రజలకు గిఫ్ట్‌గా అందజేస్తామని చెప్పారు.

ప్రభుత్వ భూమి అంటే ప్రజల భూమి అని కేటీఆర్ అన్నారు. ప్రజల భూమిని కాపాడాల్సింది పోయి ఇష్టమొచ్చినట్టుగా చేస్తానంటే కుదరదని చెప్పారు. ప్రజల సొమ్ముకు సీఎం రేవంత్ రెడ్డి కేవలం తాత్కాలిక ధర్మకర్త మాత్రమేనని దానికి ప్రజలే ఓనర్ అని అన్నారు. పచ్చని చెట్లను నరకొద్దని విద్యార్థులు నిరసనలు చేస్తుంటే ప్రభుత్వం వారిని చర్చలు జరిపి, వారి ఆందోళనలు విరమించే ప్రయత్నం చేయాలని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులు వాళ్లకు ధైర్యం ఇవ్వాల్సింది పోయి వాళ్ళని గుంట నక్కలు, పెయిడ్ ఆర్టిస్టులు అని మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇక, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆనుకుని ఉన్న 400 ఎకరాల భూమిని వేలం

2లో..

## వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

### - అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లో భారీ వర్షం బీభత్సం సృష్టించింది. గత కొద్దిరోజులుగా భానుడి భగభగలతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ నగరవాసులకు గురువారం మధ్యాహ్నం కురిసిన వర్షం చాలా ఉపశమనం కలిగించింది. అయితే ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. దీంతో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అంతేకాకుండా పలుచోట్ల రోడ్లు జలమయం అయ్యాయి. దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో రోడ్లపై నీటిని క్లియర్ చేసేందుకు, నెలకొరిన చెట్లను తొలగించేందుకు ట్రాఫిక్, జీహెచ్ఎంసీ, హైడ్రా సిబ్బంది శ్రమిస్తున్నారు. అయితే హైదరాబాద్‌లో భారీ వర్షాలతో నెలకొన్న పరిస్థితులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. అకాల వర్షాల వల్ల హైదరాబాద్ నగరంలో ఉత్పన్నమైన పరిస్థితులను ఎదుర్కొనడానికి అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను

2లో..

## మంత్రివర్గ సమావేశంలో 9 అంశాలపై చర్చ

### - కీలక అంశాలకు ఆమోదం



**అమరావతి** ఏపీ రాజధాని అమరావతిలో గురువారం సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక అంశాలపై చర్చించింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఈ భేటీ అనంతరం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో ఏపీలో డ్రోన్ కార్పొరేషనను ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ నుంచి విడదీసి స్వతంత్ర సంస్థగా ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపారు. అలాగే రాష్ట్రంలో డ్రోన్ సంబంధిత అంశాలన్నింటికీ నోడల్ ఏజెన్సీగా ఏపీడీసీ వ్యవహరించాలని నిర్ణయించారు. మరోవైపు అనకాపల్లి జిల్లాలోని డీఎల్ పురం వద్ద క్యాపిటివ్ పోర్టు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో త్రీ స్టార్, ఆ పైబడిన హోటళ్లకు బార్ లైసెన్స్ ఫీజుల కుదింపునకు కూడా ఆమోదం తెలిపింది. బార్ లైసెన్స్ ల ఫీజును రూ.25 లక్షలకు కుదిస్తూ మరో నిర్ణయం తీసుకున్నారు. అలాగే యువజన, పర్యాటక శాఖ జీవోల ర్యాటిఫికేషన్ కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో పాటు రూ.710కోట్ల హడ్కో రుణానికి ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు.అలాగే ఏపీ మీడియా అక్రిడేషన్ నిబంధనలు-2025కి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. నాగార్జునసాగర్ లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ రిటైనింగ్ వాల్ నిర్మాణ ప్రతిపాదనకు

2లో..

## జగన్ ఆలోచనలన్నీ జైలువైపే

### - రెడ్ బుక్‌లో ఉండేది వారే



**అమరావతి (ప్రశ్న న్యూస్)** 'రెడ్ బుక్ పేరు చెప్పగానే వైసీపీ నాయకులు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికే ఒకరికి గుండెపోటు వచ్చింది.మరొకరు బాత్రూమ్‌లో పడి చేయి విరిగింది. చట్టాలు ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్ వర్తిస్తుంది' అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో నిరుపేద కుటుంబానికి శాశ్వత పట్టా అందించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.'గత ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలచేసింది.

2లో..

## అమరావతికి ప్రపంచబ్యాంక్ నిధులు విడుదల

### - ప్రభుత్వ ఖాతాలోకి 3500 కోట్లు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ప్రజా రాజధాని అమరావతి మరో ముందడుగు వేస్తోంది. అమరావతి సుస్థిర అభివృద్ధి ప్రాజెక్టుకు భారీ సాయం అందింది. అమరావతి ప్రాజెక్టు ఆర్థిక సాయానికి ఇచ్చిన హామీ మేరకు.. ప్రపంచ బ్యాంక్ నిధులు విడుదల చేసింది. మొదటి విడతగా రు. 3535కోట్ల రుణాన్ని ప్రపంచ బ్యాంక్ విడుదల చేసింది. ఈ మొత్తం ఏపీ ఖాతాలకు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి, వరల్డ్ బ్యాంక్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ), కేంద్ర ప్రభుత్వం, హుడ్కో సహా పలు సంస్థలు

2లో..

## హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం

### - చెరువులను తలపిస్తున్న రోడ్లు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో భారీ వర్షం కురుస్తోంది. దీంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. వర్షం కారణంగా వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్ బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణ గూడ, లక్డీకాపుల్ ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయం అయ్యాయి. రోడ్లపై వర్షపు నీరుతో వాహనదారులు, బాటసారులు చాలా ఇబ్బందులు పడ్డారు. డ్రైనేజీలు పొంగిపోవడంతో పాటు ట్రాఫిక్కుఅంతరాయం ఏర్పడింది. భారీ వర్షం, ఈదురు గాలులకు నగరంలోని పలు చోట్ల చెట్లు నెలకొరిగాయి. దీంతో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. మరోవైపు సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లోనూ భారీ వర్షం కురుస్తుంది. గత కొన్ని రోజులతో ఎండలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు వర్షం ఉపశమనం కలిగించింది. సాయంత్రం 5 గంటల వరకు ఏకధాటిగా వర్షం పడుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది.తిరుమలగిరి, బోయిన్ పల్లి, అల్వాల్, మారేడుపల్లి చిలకలగూడ ప్యాట్నీ ప్యారడైస్ ప్రాంతాల్లో ఏకధాటిగా వర్షం కురుస్తోంది. ఒక్కసారిగా కురుస్తున్న వర్షానికి రహదారులన్నీ జలమయమయ్యాయి.

2లో..

## కంచ గచ్చిబౌలి భూముల్లో పనులపై సుప్రీంకోర్టు స్టే

### - తెలంగాణ సర్కార్‌కు ఊహించని షాక్



**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ లోని కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఆ భూముల్లో తక్షణం పనులు ఆపేయాలని ఆదేశాలు జారీచేసింది. చెట్లు కొట్టివేయడం చాలా తీవ్రమైన అంశమని జస్టిస్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోలేరని తెలంగాణ సీఎస్ పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెట్ల నరికివేతగా సుమోటోగా విచారణ చేపట్టామని హైకోర్టు రిజిస్ట్రార్ ను ప్రత్యక్ష పరిశీలనకు పంపించి నివేదిక

2లో..

# ట్రంప్ సుంకాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలి

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ ఉత్పత్తులపై విధిస్తున్న సుంకాల విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ, అమెరికా సుంకాలు మన ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తాయని అన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోబోతుందో స్పష్టం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ భారత్–చైనా సరిహద్దు వివాదాన్ని ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. చైనా మన దేశానికి చెందిన 4 వేల కిలోమీటర్లకు పైగా భూభాగాన్ని ఆక్రమించిందని, దీనిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బీజింగ్ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిసిందని ఆయన అన్నారు. ఆక్రమిత భూభాగాన్ని త్వరగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం అక్కడి రాయబారి ద్వారా వెలుగులోకి వచ్చిందని తెలిపారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ప్రతిస్పందించారు. ఏ ప్రభుత్వ హయాంలో చైనా ఈ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకుందో అందరికీ తెలుసని అన్నారు. డోక్లాం ఘటన జరుగుతున్న సమయంలో బీజింగ్ అధికారులతో కలిసి ఎవరు సూప్ తాగారో కూడా తెలుసని ఠాకూర్ విమర్శించారు. ఇలాంటి అంశాలను రాజకీయం చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని, గతంలో జరిగిన తప్పిదాలకు కాంగ్రెస్ సమాధానం చెప్పాలని నిలదీశారు.

# కంచ గచ్చిబౌలి భూములపై ప్రభుత్వ కీలక నిర్ణయం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కంచ గచ్చిబౌలి భూముల వివాదం కోర్టులు, ప్రతిపక్షాలు చుట్టుముట్టడంతో ప్రభుత్వం ఓ అడుగు వెనక్కి వేసింది. వివాద పరిష్కారానికి మార్గం కనుక్కునేందుకు వ్యూహరచన చేస్తోంది. అందుకే ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. మంత్రులతో ఏర్పాటు చేసిన కమిటీ ఆందోళనకారులతో చర్చలు జరపనుంది. రోజు రోజుకు మరింత వివాదాస్పదమవుతున్న 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూములపై కీలక నిర్ణయం తీసుకుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కమిటీ ఏర్పాటు చేసింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆందోళ వ్యక్తం చేస్తున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులు, ప్రజాసంఘాలతో సంప్రదింపులు జరపనున్నారు. ఈ వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. గురువారం ఉదయం నుంచి గచ్చిబౌలి భూ వివాదంలో చాలా పరిణామాలు జరిగాయి. ఓవైపు ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడుతుంటే. మరో వైపు కోర్టులు వెంటాడాయి. హైకోర్టు, సుప్రీం కోర్టు రెండూ న్యాయస్థానాలు కూడా ప్రభుత్వం తీరు, అధికారుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశాయి.

# థాయ్ లో ప్రధాని మోదీకి విశిష్ట కానుక

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత ప్రధాని నరేంద్ర మోదీకి థాయ్‌లాండ్ ప్రధాని పెటోంగ్‌టార్న్ షినవత్రా విశిష్ట కానుకను అందజేశారు. బ్యాంకాక్‌లో జరిగిన ద్వైపాక్షిక చర్చల సందర్భంగా 'ది వరల్డ్ తిపిటక: సజ్జాయ ఫొనెటిక్ ఎడిషన్' పేరు గల బౌద్ధ గ్రంథాన్ని మోదీకి బహుకరించారు. ఈ చర్య భారత్, థాయ్‌లాండ్ మధ్య బలమైన సాంస్కృతిక, భాషాపరమైన, మతపరమైన సంబంధాలకు నిదర్శనంగా నిలుస్తోంది. 'తిపిటక' అంటే పాలీ భాషలో 'మూడు బుట్టలు'. ఇది బౌద్ధ ధర్మ గ్రంథాలలో ప్రధానమైనది. ఇందులో బౌద్ధ సన్యాసుల నియమాలు, సూత్రాలు, బోధనలు సంగ్రహించబడి ఉంటాయి. ఈ గ్రంథం మొత్తం 108 సంపుటాలుగా ఉంది. థాయ్ ప్రభుత్వం రాజు భూమిబల్ అతుల్యతేజ్ (రామ–9), రాణి సిరికిట్ 70వ వార్షికోత్సవం సందర్భంగా 2016లో 'వరల్డ్ తిపిటక ప్రాజెక్ట్'లో భాగంగా ఈ ప్రత్యేక ఎడిషన్‌ను ప్రచురించింది. పాలి, థాయ్ లిపులలో రూపొందించబడిన ఈ గ్రంథం, తొమ్మిది మిలియన్లకు పైగా పదాలను కలిగి ఉంది. అంతేకాకుండా, ఇది కచ్చితమైన ఉచ్ఛారణతో పఠించేందుకు వీలుగా రూపొందించబడింది. కానుక అందుకున్న సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ, "ప్రధాని షినవత్రా నాకు తిపిటకను బహుమతిగా ఇచ్చారు. లార్డ్ బుద్ధుని పుణ్యభూమి అయిన భారతదేశం తరపున నేను దానిని వినయంగా స్వీకరించాను. గత సంవత్సరం, భారతదేశం లార్డ్ బుద్ధుని పవిత్ర అవశేషాలను, ఇద్దరు ప్రధాన మతగురువులను థాయ్‌లాండ్‌కు పంపింది. దాదాపు నాలుగు మిలియన్ల మంది ప్రజలు ఆ అవశేషాలకు నివాళులర్పించారని తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది" అని అన్నారు. థాయ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, థాయ్‌లాండ్ రాజులు బౌద్ధమత సంరక్షకులుగా ఉండటంతో పాటు, తిపిటకను ఇతర దేశాలకు వ్యాప్తి చేయడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

# సీఎంకు స్వీయ నియంత్రణ లేదా?

వ్యక్తం చేశారు. సీఎం చేసిన కామెంట్స్ తెలుసుకున్న జస్టిస్ గవాయ్ ఘాటుగా స్పందించారు. సీఎంకు స్వీయనియంత్రణ లేదా అని ప్రశ్నించారు. ఇంతకు ముందు కూడా ఇలాంటి ఘటన జరిగిందని గుర్తు చేశారు. ఇంతలో ప్రతిపక్షం గురించి సింఘ్వీ మాట్లాడుతుంటే అవన్నీ అప్రస్తుతమని అన్నారు గవాయ్. మళ్లీ ఇలాంటివి రిపీట్ అయితే కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. స్పీకర్‌పై ఎవరూ ఒత్తిడి తీసుకురావం లేదని సింగిల్ బెంచ్ తీర్పు తర్వాత చర్యలు తీసుకొని ఉంటే సమస్య ఇక్కడి వరకు వచ్చేది కాదన్నారు. అనంతరం వాదనలు ముగిసినట్టు ప్రకటించిన ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేస్తున్నట్టు ప్రకటించింది. తెలంగాణలో కారు గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కండువాలు మార్చేశారని బీఆర్ఎస్ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. వారిపై అనర్హత వేటు వేయాలని అభ్యర్థించింది. స్పీకర్ చర్యలు తీసుకోకపోవడంతో విషయాన్ని కోర్టుకు తీసుకెళ్లింది. అనర్హత వేటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద హైకోర్టులో పిటిషన్ వేశారు. ఇక్కడ కొట్టేయడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# కొత్త అవకాశాలను అధ్యయనం చేస్తున్నాం

వల్ల ఎదురయ్యే చిక్కులను జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని వెల్లడించింది. అలాగే అమెరికా కొత్త వాణిజ్య విధానంలోని అభివృద్ధి కారణంగా తలెత్తే కొత్త అవకాశాలను సైతం అధ్యయనం చేస్తున్నామని తెలిపింది. వికసిత భారత్‌ను దృష్టిలో పెట్టుకొని.. దేశంలోని పరిశ్రమలు, ఎగుమతిదారులతో సహా వాటాదారులతో చర్చలు జరుపుతూన్నామని వివరించింది. అలాగే సుంకాల అంచనాలతోపాటు ఎదురయ్యే పరిస్థితులను సైతం అంచనా వేస్తున్నామని పేర్కొంది. అమెరికా కొత్త వాణిజ్య విధానం వల్ల కలిగే అవకాశాలను సైతం అధ్యయనం చేస్తుందని తెలిపింది. ఇక అమెరికా అధ్యక్షుడు అన్ని వాణిజ్య భాగస్వాముల నుంచి దిగుమతులపై 10 నుంచి 50 శాతం వరకు అదనపు విలువలకు తగ్గట్లుగా సుంకాలు విధిస్తూ పరస్పర సుంకాలపై ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారని వాణిజ్యం, పరిశ్రల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2025, ఏప్రిల్ 5వ తేదీ నుంచి 10 శాతం బేస్ లైన్ సుంకం అమల్లోకి వస్తుందంది. ఏప్రిల్ 9వ తేదీ నుంచి అదనపు విలువలకు తగ్గట్లు విధుల సుంకం అమల్లోకి రానుందని పేర్కొంది. భారత్ నుంచి దిగుమతులపై 27 శాతం సుంకాన్ని యూఎస్ దేశాధ్యక్షుడు ట్రంప్ విధించారు. అలాగే యూరోపియన్ యూనియన్‌కు 20 శాతం, జపాన్‌కు 24 శాతంతోపాటు దక్షిన కొరియాకు 25 శాతం సుంకం విధించారు. వైట్‌హౌస్‌లో ట్రంప్ మీడియాలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ తన స్నహితుడని తెలిపారు. తమతో ఆయన సరిగ్గా వ్యవహరించడం లేదన్నారు. వాళ్లు మా నుంచి 52 శాతం సుంకం వసూల్ చేస్తున్నారన్నాని చెప్పిన సంగతి తెలిసిందే.

# ఆ 400 ఎకరాలు ఎవరూ కొనొద్దు

వేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనపై ప్రతిపక్షాలు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనకు వ్యతిరేకంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సియు) విద్యార్థులు నిరసనలు కొనసాగిస్తున్నారు.

# మొదట బ్రెస్ట్ క్యాన్సర్ ను గుర్తించడం ముఖ్యం

**హైదరాబాద్** ప్రపంచంలో మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ అనే సమస్య ఆందోళనకరంగా ఉంది. మొదట బ్రెస్ట్ క్యాన్సర్ ను గుర్తించడం ముఖ్యమని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు. ఏఐజీ ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో అయన మాట్లాడారు.

క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే 100 శాతం క్యాన్సర్ నుండి జయించవచ్చు. మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ఏడాదికి ఒకసారి ప్రతి ఒక్క మహిళ స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవాలి. హైదరాబాద్ నగరంలో ప్రపంచస్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. పోలీస్ శాఖలో పని చేస్తున్న మహిళల కోసం ఈ క్యాంప్ ను ఏఐజి హాస్పిటల్ ఏర్పాటు చేయడం పట్ల ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

# జగన్ ఆలోచనలన్నీ జైలువైపే

మేము అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాం. మేము ప్రతిపక్షనేత ఇంటిగేటుకు తాళ్లు కట్టలేదు తప్పుడు కేసులు బనాయించడం లేదు'అని మంత్రి తెలిపారు. 'డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కంటే ఎక్కువగా జగన్ కు జడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చాం. ఆయన స్వేచ్ఛగా ప్రజల్లోకి వెళ్లే అవకాశం కల్పిస్తున్నాం. వారు తప్పుడు ప్రచారం చేస్తే ఎలా తిప్పికొట్టాలో మాకు తెలుసు'అని మంత్రి నారా లోకేశ్ చెప్పుకొచ్చారు.

**- తప్పుడు ప్రచారం చేస్తున్నందుకే రెడ్ బుక్ పేరు చెప్పా**

'కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 35వేలమంది ప్రజలు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు పొట్టచేతబట్టుకొని వలసలు వెళ్లారు. యువగళం పాదయాత్ర సమయంలో అక్కడ వలసలను నివారిస్తానని హామీ ఇచ్చా. ఆ మాటమేరకు కనిగిరిలో తొలి రిలయన్స్ సిబిజి ప్లాంటు ఏర్పాటు చేశాం'అని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. 'స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి 50వేల ఎకరాల భూములు ఇచ్చేందుకు తమ రైతులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. దానిపై రిలయన్స్ డైరక్టర్ స్పందించి 50ప్లాంట్లు అక్కడే ఏర్పాటుచేస్తామని అన్నారు. కరువు ప్రాంతంలో పెద్దఎత్తున యువతకు ఉపాధి కల్పించేందుకు ఇటువంటి ప్రాజెక్టులు తెస్తుంటే వైసీపీవారికి కడుపుమంట దేనికి? బొబ్బలు వస్తాయంటూ దానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ దుష్ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే అటువంటి వారిని రెడ్ బుక్‌లోకి ఎక్కిస్తానని చెప్పా'అని మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు.

**- జగన్ కు సొంతవాళ్లను కలిసేందుకే తీరికలేదు**

'సొంత చెల్లి, తల్లికి న్యాయం చేయలేని వారు మాకు చెబుతారా? ప్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే ఉంటాయి. తప్పుచేశారు కనుక ఆయన ధైర్యంగా ప్రజల్లో తిరగలేకపోతున్నాడు. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఎవరినీ కలవలేదు. ప్రతిపక్షంలోకి వెళ్ళిన తరువాత కూడా కనీసం కార్యకర్తలను కలిసే సమయం జగన్‌కు లేదు'అని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. 'ప్రజలను కలిసే ఓపిక ఆయనకు ఎక్కుడుంది? ప్రజాసమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అయిదేళ్లు ఆయన నివసించే ప్రాంతంలో ప్రజల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదు? పైగా ఆయన ఇంటిదారి కోసం పేదోళ్ల ఇళ్లను కూల్చారు. పేదలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం మాది. మాతో అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడలేక కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో మా ప్రభుత్వం పారదర్శకంగా దర్యాప్తు చేస్తోంది. తప్పుచేసిన వారు ఎవరైనా వదిలే ప్రసక్తిలేదు'అని మంత్రి నారా లోకేశ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

**- విజనరీ - ప్రిజనరీకి ఎంతో తేడా ఉంది**

'విజనరీ లీడర్‌కు – ప్రిజనరీకి ఎంతో తేడా ఉంది. ప్రపంచంలో వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా మనబిడ్డలను సిద్ధం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. 1994లో చంద్రబాబు తొలిసారి సీఎం అయినప్పుడు కొందరు ప్రత్యర్థులు కంప్యూటర్లు అన్నం పెడతాయా అంటూ అవహేళన చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌లో ఐటి ఎన్నిలక్షలమంది యువత ఉద్యోగాలు చేస్తున్నారో కళ్లముందు కన్పిస్తోంది'అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. 'చంద్రబాబునాయుడు ఎంతో ముందుచూపుతో ఆలోచించి ఐటి టవర్, ఐఎస్ బి, జీనోమ్ వ్యాలీ, అవుటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్పోర్ట్ వంటివాటిని అభివృద్ధి చేశారు. ఫలితంగా ఈరోజు హైదరాబాద్ అంతర్జాతీయస్థాయి నగరంగా తయారైంది. విభజిత ఆంధ్రప్రదేశ్ ను అదేస్థాయిలో అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు అవిశ్రాంతంగా కృషిచేస్తున్నారు. నిరుపేదలను పేదరికం నుంచి శాశ్వతంగా బయటకు తేవాలన్న లక్ష్యంతో పి4 విధానానికి రూపకల్పన చేసి, ఇటీవల ప్రారంభించారు'అని మంత్రి నారా లోకేశ్ చెప్పుకొచ్చారు.

**- రైతులకు న్యాయం చేసే బాధ్యత మాది**

'రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. వరికి సంబంధించి గత ప్రభుత్వ బకాయిలను చెల్లించడమేగాక కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్న ధాన్యానికి ఎప్పటికప్పుడే డబ్బు రైతుల ఖాతాల్లో జమచేస్తున్నాం. తక్కువ ధర పలికే కొన్నిరకాల మిర్చి కనీస మద్దతుధర రూ.11,500 అందజేస్తున్నాం'అని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 'పసుపు ధరలకు సంబంధించి నేను దృష్టిసారించా. గిట్టుబాటు ధరలపై అచ్చంనాయుడు, నాదెండ్ల మనోహర్ లతో కూడిన కమిటీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. రైతు నష్టపోకుండా చూసుకునే బాధ్యత మా ప్రభుత్వానిది. కొన్నిరకాల పంటల ఎక్కువగా వచ్చినపుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ తో ధరలను స్థిరీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం'అని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.

# అమరావతికి ప్రపంచబ్యాంక్ నిధులు విడుదల

ఈ ప్రాజెక్ట్‌కు నిధులు సమకూర్చుతున్నాయి. ఈ నిధులతో అమరావతిని ఆధునిక, వాతావరణ–స్థిరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.

**- వరల్డ్ బ్యాంక్ నుంచి ?3,535 కోట్లు**

వరల్డ్ బ్యాంక్ అమరావతి అభివృద్ధి కోసం ?3,535 కోట్లను మొదటి విడతగా విడుదల చేసింది. ఈ నిధులు త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలకు జమ కానున్నాయి. అమరావతి ప్రాజెక్టు 6800కోట్ల (%వి%800 మిలియన్లు). అందించేందుకు అక్టోబర్‌లో జరిగిన వరల్డ్ బ్యాంక్ గవర్నింగ్ బాడీ సమావేశంలోనే ఆమోదించారు. అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద, నగరం మొదటి దశ అభివృద్ధికి వరల్డ్ బ్యాంక్ సహాయం అందిస్తుంది. ఈ కార్యక్రమం సంస్థలను బలోపేతం చేయడానికి, రాష్ట్రాన్ని గ్రోత్ సెంటర్‌గా , ఇంక్లూసివ్ సిటీగా నిర్మించడానికి, నివాసితులకు అవకాశాలను సృష్టించడానికి సహాయపడుతుంది. 2050 నాటికి 35 లక్షల మంది జనాభాను సమకూర్చేందుకు 217 చదరపు కిలోమీటర్ల నగరం కోసం ఏపీప్రభుత్వం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసిందని ప్రస్తుతం అమరావతి ప్రాంతంలో సుమారు 1 లక్ష మంది నివసిస్తున్నారని ప్రపంచబ్యాంక్ తన నివేదికలో పొందుపరిచింది. నగర రవాణా అవసరాలను ప్లాన్ చేయడానికి, నిర్వహించడానికి కొత్త ఏకీకృత మెట్రోపాలిటన్ రవాణా అథారిటీని స్థాపించడంలోనూ నీటి సరఫరా, మురుగునీటి వంటి ప్రాథమిక సేవల కోసం ఈ నిధులు ఉపయోగపడతాయని చెప్పింది.

**- అమరావతి నవీన నగర నమూనా**

అమరావతి నగరం కోసం ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ వాతావరణ–స్థిరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుంది. ఇందులో 320 కిలోమీటర్ల ఆర్టీరియల్ రోడ్ గ్రిడ్, కార్బన్ ఫుట్ ప్రింట్ తక్కువ ఉండే1,280 కిలోమీటర్ల నైబర్‌హుడ్ రోడ్లు, విద్యుత్ , టెలికమ్యూనికేషన్ కనెక్టివిటీ కోసం డక్ట్‌లు, నీటి సరఫరా, మురుగునీరు, వర్షపు నీటి డ్రైనేజీ కోసం నగరవ్యాప్త వ్యవస్థలు ఉంటాయి. భవిష్యత్ వరదల ప్రమాదాలను తట్టుకునేందుకు వరద నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తారు. ఇందులో ప్రకృతి ఆధారిత పరిష్కారాలు, 30 శాతం భూమిని ఖాళీ స్థలాలుగా రిజర్వ్ చేయడం, నీటి నిల్వ రిజర్వాయర్లు సృష్టించడం, బలమైన వరద రక్షణ మౌలిక సదుపాయాల నిర్మాణం, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఉంటాయి. కేవలం మౌలిక సదుపాయాల కల్పన మాత్రమే కాకుండా వతి మాస్టర్ ప్లాన్‌లో నివాస ప్రాంతంలో 22 శాతం భూమి పేదల గృహ నిర్మాణం కోసం కేటాయించారని, మహిళలు, యువత నైపుణ్యానికి కూడా నిధులు వినియోగిస్తారని ప్రపంచబ్యాంక్ తెలిపింది.

**- ఏడీబీ రుణం ?6,700 కోట్లు**

ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) కూడా అమరావతి కోసం ?6,700 కోట్ల రుణాన్ని ఆమోదించింది. ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ –ఏడీబీ నుండి %వి%788.8 మిలియన్ల రుణానికి అక్టోబర్‌లోనే ఆమోదం లభించింది. మొదటి విడత త్వరలో అందుబాటులోకి రానుంది. కేంద్ర ప్రభుత్వం అమరావతి అభివృద్ధికి ప్రత్యేక సహాయంగా ?1,400 కోట్లను మంజూరు చేసింది. ఈ నిధులు ప్రాజెక్ట్‌కు అదనపు ఊతం ఇవ్వనున్నాయి. హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హుడ్కో) అమరావతి కోసం ?11,000 కోట్ల రుణాన్ని అందించేందుకు అనుమతి లేఖను ఇప్పటికే సమర్పించింది. ఈ రుణం నిర్మాణ కార్యకలాపాలను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది. జర్మన్ ఆర్థిక సంస్థ నుంచి ?5,000 కోట్ల నిధులు కూడా అందే ప్రక్రియలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై మరింత స్పష్టత కోసం అధికారిక నిర్ధారణ కావాల్సి ఉంది.

# వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

ఆదేశించారు. భారీ వర్షంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ఈదురుగాలుల కారణంగా తలెత్తిన పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యల కోసం అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. హైదరాబాద్ నగరంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రదేశాల్లో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్‌ఎంసీ, పోలీసు, హైడ్రా విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి సరఫరాను పునరుద్ధరించాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అన్నారు. పోలీసులు క్షేత్రస్థాయిలో ఉండి ట్రాఫిక్ సమస్యను ఎక్కడికక్కడ పరిష్కరించాలని సూచించారు. ఇక, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు యంత్రాంగం, ఇతర అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# కంచ గచ్చిబౌలి భూముల్లో పనులపై సుప్రీంకోర్టు స్టే

తెప్పించుకున్నామన్నారు. ఆ రిపోర్టును పరిగణనలోకి తీసుకున్నామని జస్టిస్ గవాయ్ ప్రకటించారు.

**- అటవీ భూముల్లో కూల్చివేతలకు అటవీ పర్మిషన్ తీసుకున్నారా.?**

కంచ గచ్చిబౌలి భూముల్లో భారీ నిర్మాణాలు చేపట్టినట్లుగా గుర్తించామని సుప్రీంకోర్టు తెలిపారు. నెమళ్లు ఇతర వన్య ప్రాణాలు ఉండే వంద ఎకరాల ప్రాంతాన్ని ధ్వంసం చేసినట్లుగా నివేదిక వచ్చిందని సుప్రీంకోర్టు తెలిపింది. పర్యావరణ, ఫారెస్ట్ అనుమతులు తీసుకున్నారో లేదో అఫిడవిట్ దాఖలు చేయాలని తెలంగణ సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. అటవీ ప్రాంతంలో ఎందుకు చెట్లు నరికేశారని ప్రశ్నించింది. రిట్ పిటిషన్ తయారు చేయాలని అమికస్ క్యూరికీ సుప్రీంకోర్టు సూచించింది. తెలంగాణ సీఎస్ ను ప్రతివాదిగా చేర్చాలని సుప్రీంకోర్టు తెలిపింది. ఏదైనా ఉల్లంఘన జరిగితే సీఎస్‌దే బాధ్యతని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

**- ఆరు నెలల వరకూ కంచగచ్చిబౌలి భూముల స్థితి యథాతథం**

ఈ క్రమంలో సుప్రీంకోర్టు మరో కీలక నిర్ణయం తీసుకుంది. నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఆ కమిటీకి ఆరు నెలల సమయం ఇచ్చింది. అంటే మరో ఆరు నెలల వరకూ అక్కడ ఎలాంటి కార్యక్రమాలు చేపట్టే అవకాశం లేదని అనుకోవచ్చు. మరో వైపు హైకోర్టులోనూ ఈ అంశంపై విచారణ జరిగింది. కేసు విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టొద్దని ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది.

**- హైకోర్టులోనూ వాదనలు**

సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉన్న 400 ఎకరాల్లోని చెట్లను నరికి వేస్తున్నారని అడ్డుకోవాలంటూ సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలైంది. పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని పిటిషనర్ తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టును కోరారు. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనాన్ని కోరారు. అయితే, పిటిషన్‌పై మధ్యాహ్నం 3.45కు విచారణ చేపడతామని ధర్మాసనం పేర్కొంది. అప్పటి వరకు ప్రభుత్వం పనులు చేపడుతున్న స్థలాన్ని సందర్శించి నివేదిక ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రార్‌ను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. దీనిపై హైకోర్టులో విచారణ జరుగుతోందని సుప్రీంకోర్టుకు తెలుపగా హైకోర్టులో జరిగే విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని జస్టిస్ బీర్ గవాయ్ స్పష్టం తెలిపారు. తర్వాత ఉన్నత న్యాయస్థానంలోనూ స్టే వచ్చింది. ఒకే కేసులో ఇలా హైకోర్టు, సుప్రీంకోర్టులు ఒకే రోజు విచారణ జరిపి కీలక వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది.

# సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తాం

గడువులోపు పంపిస్తామని చెప్పారు. కోర్టులపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసం ఉందని, న్యాయం గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై కఠినంగా వ్యవహరించవద్దని అదనపు డీజీ (ఇంటెలిజెన్స్), సైబరాబాద్ కమిషనర్లకు ఆదేశించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఉత్తర్వులు వెలువరిస్తూ తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు, ఇప్పటికే ఉన్న చెట్ల రక్షణ తప్ప మరే విధమైన కార్యకలాపాలను తెలంగాణ ప్రభుత్వం చేపట్టకూడదని కూడా ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఒక్క రోజులో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని తెలిపింది. తాము జారీ చేసిన ఆదేశాలలో దేనినైనా నిజమైన స్ఫూర్తితో పాటించకపోతే.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని ధర్మాసనం హెచ్చరించింది. తమ ప్రశ్నలకు సమాధానమిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీం ధర్మాసనం కోరింది. ఇక, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆనుకుని ఉన్న 400 ఎకరాల భూమిని వేలం వేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనపై ప్రతిపక్షాలు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనకు వ్యతిరేకంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులు నిరసనలు కొనసాగిస్తున్నారు. ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వం ఈ చర్యను మానుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం తమ నిర్ణయాన్ని సమర్థించుకుంటుంది. వివిధ వర్గాల నుంచి నిరసనలు, ఆ భూమి హెచ్‌సీయూకే చెందినదనే వాదనలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోలేదని స్పష్టం చేశారు.

# మంత్రివర్గ సమావేశంలో 9 అంశాలపై చర్చ

కూడా మంత్రులు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ జలహారతి కార్పొరేషన్ ద్వారా పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు రూపకల్పన చేయబోతున్నారు. దీంతో పాటు రాష్ట్రంలో పలు ప్రాజెక్టులకు భూ కేటాయింపులతో పాటు ఇతర నిర్ణయాలు కూడా ఈ భేటీలో తీసుకున్నారు.

# పట్టా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్

**తాడేపల్లి:** ఉండవల్లిలో రాజమండ్రి గోవిందు కుటుంబానికి మంత్రి నారా లోకేష్ శాశ్వత ఇళ్ళ పట్టా అందజేసారు. మన ఇల్లు – మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీ జరిగింది. గురువారం మంత్రి మొదటి పట్టా పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గతంలో జేసిబి పాలన చూశాం. రాష్ట్రంలో ఎన్డీఏ పాలనలో మొదటి ఇళ్ల పట్టా ఉండవల్లి గ్రామంలో ఇవ్వడం జరిగింది. ప్రజలు తాము నివసిస్తున్న చోటే ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని ఆనాడు కోరారు. కోరిన విధంగానే బట్టలు పెట్టి పసుపుకుంకుమతో ఇళ్ళ పట్టాలు ఇస్తున్నాం. 2019 నుంచి 2024 వరకు సొంత నిధులతో మంగళగిరిలో 26 రకాల కార్యక్రమాలు చేపట్టాను. గడచిన ఎన్నికల్లో మంగళగిరిలో చరిత్ర తిరగరాసి గెలిచానని అన్నారు. ఇండియాలోనే గొప్పగా మంగళగిరిని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. నా లక్ష్యం ఒక్కటే ఏపిలోనే అన్నీ రంగాల్లో మంగళగిరి మొదటి స్థానంలో ఉండాలి. హిందూపురంలా మంగళగిరిని టీడీపీకి కంచుకోటలా తయారు చేస్తా. నేను మంగళగిరిలో గెలిస్తే ఇళ్లు పికేస్తాను అని ప్రచారం చేశారు.. కానీ దానికి భిన్నంగా ఈరోజు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసి ప్రజల పట్ల మా చిత్తశుద్ధి నిరూపించుకున్నాం. విజనరికి ప్రిజనరికి చాల తేడా ఉంటుంది. చంద్రబాబు విజనరితో హైద్రాబాద్ ను అభివృద్ధి చేశారు. పేదరికం నుంచి పేదలను ధనవంతులుగా చేయడమే ఞ4 యొక్క లక్ష్యం. దుష్ప్రచారాలు చేసి ప్రాజెక్టులను అడ్డుకుంటే రెడ్ బుక్ లో పేర్లు ఎక్కుతాయ్. కార్యకర్తలను కలిసే సమయం జగన్ కు లేదు.. జగన్ ఇంటి ముందు రోడ్డు కోసం పేదల నివాసాలు రాత్రికి రాత్రి ఖాళీ చేయించారు. రెడ్ బుక్ లో చట్టాన్ని ఉల్లంఘించిన వారి పేర్లు ఉంటాయ్.. వారికి తగిన విధంగా శిక్ష ఉంటుంది. రెడ్ బుక్ చూసి ఒకరికి గుండె పోటు, మరొకరికి చెయ్యి విరిగిందని అన్నారు. .

# ఆటో స్టార్టర్లు తొలగించుకొని నీరు, విద్యుత్ వృథా అరికట్టండి

**మెట్ పల్లి :** వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న దృష్ట్యా, భూగర్భ జలమట్టాలు శీఘ్రంగా పడిపోతున్నాయని, విద్యుత్ వాడకం అనూహ్యంగా పెరుగుతునందున రైతులు నీటిని పంటలకు అవసరం ఉన్నంత మేరకే వాడుకోవాలని ఆటో స్టార్టర్లతో వృథా చేయొద్దని మెట్ పల్లి ఏడీఈ దురిశెట్టి మనోహర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఈ మేరకు ఏడీఈ దురిశెట్టి మనోహర్ మాట్లాడుతూ మరో రెండు వారాల్లో వరి పంట కోత దశకు చేరుకోనుందని ఎవరైనా రైతులు ఆటో స్టార్టర్లను వినియోగించి అవసరానికి మించి నీటిని తోడడం వలన నీరు వృథాగా కాలువల్లో, వాగుల్లో పడిపోవడం వల్ల అనవసరంగా నీటితో పాటు విద్యుత్ వృథా అవుతుందని భూగర్భ జలమట్టాలు కూడా అడుగంటి పోయే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియతో అవసరం ఉన్న రైతులకు నీరు అందకుండా పోతుందని, వారి పంటల పట్ల కూడా సామాజిక బాధ్యత వహించాలని రైతులకు మనవి చేశారు. ఏ ఒక్కరూ ఆటో స్టార్టర్ వినియోగించవద్దని విజ్ఞప్తి చేశారు. మెట్టుపల్లి, మల్లాపూర్ సబ్ డివిజన్ పరిధిలో 32 వేల వ్యవసాయ విద్యుత్ పంపుసెట్లు నడుస్తున్నాయని వాటికి నిరంతర ఉచిత విద్యుత్తు ప్రతిరోజు 11.22 లక్షల యూనిట్లు సరఫరా జరుగుతుందని తెలిపారు. 28 సబ్‌స్టేషన్ లు,122 11 కెవి ఫీడర్లు, 5 వేల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ ల ద్వారా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సిబ్బంది వినియోగదారులకు అందుబాటులో ఉండి కృషి చేస్తున్నారని అన్నారు. ఏదైనా సరఫరాలో లోపం తలెత్తితే 1912 కు కాల్ చేయాలని సూచించారు. రైతులు పంటలు పూర్తిస్థాయిలో చేతికి అందేంతవరకు అప్రమత్తంగా ఉండాలని నీటిని, విద్యుత్ ను వృథా చేయకుండా పొదుపుగా వాడుకొని సహకరించాలని, భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరులు అందేలా చూడాలని మెట్ పల్లి ఏడీఈ దురిశెట్టి మనోహర్ రైతులకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి -బండి రమేష్



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) ప్రజలకు నాణ్యతా ప్రమాణలతో కలిగిన వైద్యం అందించాలి అని కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు.గురువారం నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐజెక్స్ ఆయుర్వేదం హాస్పిటల్స్ ప్రారంభోత్సవం లో పాల్గొని పంచకర్మ విభాగంను ప్రారంభించి,అయన మాట్లాడుతూ నిర్వాహకులకు చైర్మన్ నూకతోటి నాగరాజు కి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు.కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండగుల యాదగిరి , కాంగ్రెస్ యూత్ నాయకులు శివ చౌదరి, రమణ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాళ్లు స్వరూప గౌడ్, బండి సుధ,ఆస్పత్రి యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ములుగు (ప్రశ్న న్యూస్)ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఏటూరు, చింతగూడెం, బుట్టాయిగూడెం, సర్వాయి, గ్రామలలో రేషన్ షాపుల వద్ద సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) గురువారం కన్నాయిగూడెం మండలంలోని గ్రామలలో రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా సన్న బియ్యంతో భోజనం చేయడం లక్ష్యంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్, లతో కలసి ప్రారంభించారు.అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతి ఒక్క సంక్షేమ పథకం అందుతుందని సమావేశంలో మంత్రి మాట్లాడారు పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గ్రంథాలయ చైర్మన్ రవి చందర్కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. అప్సర్ పాషా,మండల ఇన్చార్జి జాడి రాంబాబు, బ్లాక్ కాంగ్రెస్ ఏటూరునాగారం అధ్యక్షులు ఈర్సవడ్ల వెంకన్న, మండల ప్రజా ప్రతినిధులు మిషన్ భగీరథ అధికారులు ఎంపీడీవో ఎమ్మార్వో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రేషన్ డీలర్ లు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**వాజేడు (ప్రశ్న న్యూస్)** వాజేడు మండలంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈనాడు రిపోర్టర్ తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వాజేడు మండలం సుందరయ్య కాలనీ వాసి, హైదరాబాద్ ఫ్లై ఓవర్ నుంచి దూకి చనిపోయిన సాయి ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతు ఆత్మహత్య చేసుకోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి, ప్రభుత్వం ద్వారా నష్టపరిహారాన్ని వచ్చే విధంగా చూస్తా అని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితి బి.ఆర్.ఎస్ రజతోత్సవ కార్యక్రమం.

### ఈ నెల 27న వరంగల్లో జరపడానికి సన్నాహాలు చేస్తున్నారు.





బి ఆర్. ఎస్ పార్టీధినేత కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో కరీంనగర్ , ఆదిలాబాద్ జిల్లాల పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది . ఈ నెల 27 న వరంగల్ లో జరగనున్న బహిరంగ సభ , పార్టీ రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణ అంశంపై సమావేశంలో చర్చించారు . పలు అంశాలపై బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్ రెండు జిల్లాల ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్ , జోగినపల్లి సంతోష్ కుమార్ , మాజీ మంత్రి , ఎమ్మెల్యే గంగుల కమలాకర్ , మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ , పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ , ఎమ్మెల్సీ ఎల్ .రమణ , ఎమ్మెల్యేలు డా . కల్వకుంట్ల సంజయ్ , పాడి కౌశిక్ రెడ్డి , అనిల్ జాదవ్ , కోవా లక్ష్మి , పార్టీ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు కరీం నగర్ తోట ఆగయ్య సిరిసిల్ల జోగు రామన్న ఆదిలాబాద్ బాల్క సుమన్ మంచిర్యాల కోరుకంటి చందర్ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధూకర్, వొడితెల సతీష్ కుమార్ , రసమయి బాల కిషన్ , సుంకే రవి శంకర్ , దాసరి మనోహర్ రెడ్డి, కల్వకుంట్ల విద్యాసాగర రావు , నడిపెల్లి దివాకర్ రావు , దుర్గం చిన్నయ్య , పార్టీ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు , పార్టీ జిల్లాల నాయకులు దావా వసంత , చల్మెడ లక్ష్మీ నరసింహారావు , జాన్సన్ నాయక్ , రామకృష్ణారెడ్డి , రమాదేవి , కిరణ్ కొమ్మెర , విలాస్ , శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు .

# సంపదను సృష్టించడం నాయకుడి లక్షణం

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్**

**- కానపల్లె గ్రామ సచివాలయ నూతన భవన సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు**



**బద్వేలు** సంపదను సృష్టించడం నాయకుడి ప్రధాన లక్ష్యం అని, ఉన్నవూరు, సొంత ప్రాంతాన్ని చక్కబెడితే.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినట్లే అని.. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు. ప్రొద్దుటూరు మండలం కానపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవన సముదాయ ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా గ్రామ సచివాలయ భవనానికి జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ప్రారంభోత్సవం చేయగా, భారత్ నిర్మాణ్ సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో కలిసి మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం రైతు సేవాకేంద్రాన్ని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పల్లెసీమల ప్రగతికి గ్రామ సచివాలయాలే ఆయువు పట్టు అని తెలుపుతూ.. సంపదను సృష్టించడం నాయకుడి ప్రధాన లక్ష్యం అన్నారు. అదే నిజాన్ని నమ్మిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ.. ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక స్థితిని ప్రస్తుతం 4వ స్థానంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. అదే బాటలో నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 విధానం ద్వారా.. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పారిశ్రామికవేత్తల సమన్వయ సహకారంతో ముందుకు సాగుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో.. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజల ఇంటి ముంగిటే గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా అన్ని రకాల విస్తృతమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. కేంద్ర ఆర్థిక సంఘం సహకారంతో వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం వినూత్నమైన మార్పులను తీసుకొచ్చిందన్నారు. సేవలను మరింత విస్తృతం చేస్తూ.. ప్రజలకు ఆరోగ్య భద్రతను కల్పిస్తోందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరంగా తన వంతు సహకారాన్ని అందించడంలో ఎప్పుడూ ముందుంటామన్నారు.చడంలో రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన, సంపన్నమైన పట్టణంగా ప్రొద్దుటూరు అభివృద్ధి చెందుతోందన్నారు. అలాంటి ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను సంతృప్తికరంగా అందిస్తోందన్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి4 విధానం ద్వారా.. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇంకనూ పేదలుగా మిగిలి ఉన్న కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి, అధికారి, ఆర్థిక సంపన్నులు తమవంతు బాధ్యతను తీసుకోవాలన్నారు. సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులు ఎంతో కొంత శక్తి సామర్థ్యాలను అవసరమున్న మేరకు ఇతరులకు అనుసంధానం చేసి పీ 4 విధానాన్ని సఫలీకృతం చేయాలన్నారు. విద్య ఆరోగ్య ఆర్థిక జీవనోపాధిలో వృద్ధి సాధించి పేదరికం నిర్మూలించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రొద్దుటూరు నియోజకవర్గం ముందంజలో నడుస్తోందని చెప్పడానికి గర్విస్తున్నామన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా గ్రామ సచివాలయ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పని చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయాలు రాష్ట్రాభివృద్ధికి ప్రమాణికాలుగా నిలిచాయన్నారు.

ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ఒకే ప్రాంగణంలో గ్రామీణ ప్రజలకు అన్ని రకాల సేవలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోనే అత్యంత అధునాతన వసతులతో.. ఒకే ప్రాంగణంలో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల భవనాలను ప్రభుత్వ నిధులతో నిర్మించి, ప్రస్తుతం ప్రారంభానికి నోచుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న గ్రామ సచివాలయ భవనాలు ప్రభుత్వ ప్రజా సేవలకు ప్రమాణికాలుగా సచివాలయ భవనాలు నిలిచాయని చెప్పుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు.

# యూనివర్సిటీ భూములు అమ్మొద్దు

- సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలి.....
- యూనివర్సిటీ విద్యార్థుల పైన పోలీసులు నిర్బంధం ఆపాలి....
- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు.....



**నర్సంపేట** హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మే ఆలోచనన ప్రభుత్వం విరమించుకోని, సిపిఎం విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని అపాలని,సీపీఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద నిరసన కార్యక్రమం చేశారు.ఈ సందర్బంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ, హెచ్.సీ.యు భూముల రక్షణ కోసం పోరాటం చేస్తున్న విద్యార్థుల పై లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిచారు.అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి నాయకులను,సీపీఎం నాయకులను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు.తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడం ఎంతవరకు సమాంజసమని ప్రశ్నించారు.400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని అన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు.ఐదు రోజుల నుండి పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని కొంతమంది విద్యార్థులను రిమాండ్ చేసారని అన్నారు. పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం అనేది సిగ్గుమాలిన చర్యగా బావించారు.ఈ రకమైన పద్ధతులలో ఇబ్బందులకు గురిచేయడం అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీష్ బుర్రి ఆంజనేయులు,హన్మకొండ సంజీవ కలకోట అనిల్ వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, వీరన్న, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# భారతి తీర్థ స్వామి వజ్రోత్సవాలు

**తిరుపతి** శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ స్వామి వారి 75వ జన్మదిన సందర్భంగా వజ్రోత్సవ మహాసభలు, తిరుపతి శృంగేరి శంకర మఠంలో నిర్వహించారు. శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర శారదాంబ గుడిలో విశేష పూజా కార్యక్రమాలు అలాగే రాముల వారి గుడి ఉత్తరమాడవీధిలోని శంకరమఠంలో శ్రీ ఆది శంకరాచార్యుల వారికి అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు.సాయంత్రం లలిత సహస్రనామం, విష్ణు సహస్రనామం, సౌందర్య లహరి పారాయణ సుమారు 70 మంది ముత్తైదువులతో ఈ పారాయణ జరిగింది.ప్రముఖ ప్రవచనకర్త కుప్ప విశ్వనాథ శాస్త్రి ఆధ్వర్యంలో వేద శాస్త్ర పండితుల సభలు నిర్వహించినారు.శాస్త్రి ఈరోజు ఆదిశంకరాచార్య గురు పరంపర గురించి శృంగేరి శంకరమఠ భారతి తీర్థ స్వామి, విధు శేఖర భారతి స్వామి వార్ల గురించి విశేషంగా ప్రవచనం అందించారు. గురువారం విశేషంగా శ్రీ భారతీయ తీర్థ స్వామి వారి కృపతో శ్రీ గంద్రకోట లక్ష్మి మనోహర్ గారు ఈ తిరుపతి శంకర మఠం శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమం మొత్తం ధర్మాధికారి శ్రీ రాళ్లపల్లి రామమూర్తి గారి ఆధ్వర్యంలో జరిగింది. తిరుపతి శంకర మఠం మేనేజర్ నడింపల్లి కృష్ణ, పూర్ణచంద్ర , సురభి మురళి పాల్గొన్నారు.

# మంగళగిరిని నెంబర్ 1 గా నిలబెడతాం

**మంగళగిరి:** గుంటూరు జిల్లాలోని మంగళగిరిని నెంబర్ 1 నగరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమాన్ని ఈ ఉదయం ఉండవల్లిలో ఇంటి స్థలం పట్టా ఇచ్చి ప్రారంభించారు. మంగళగిరిని దేశంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా నిలబెట్టేందుకు 50 కార్యక్రమాలను రూపొందించుకున్నట్లు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టామన్నారు. స్వచ్ఛతలో మంగళగిరిని దేశంలోనే మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేబినెట్ ఆమోదం పొందిన 100 పడకల ఆస్పత్రికి త్వరలో శంకుస్థాపన జరుగుతుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో మంగళగిరిలోనే 50కి పైగా పథకాల అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంగళగిరిని అన్ని రంగాల్లో ప్రథమంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నానన్నారు. ప్రభుత్వ నిధులతోనే కాదు సొంత నిధులతోనూ మంగళగిరి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కుప్పం, హిందూపురంలా మంగళగిరినీ టీడీపీకి కంచుకోట చేస్తానని చెప్పారు. చేనేత సోదరులకు కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. స్వర్ణకారులకు ప్రత్యేకంగా జెమ్స్ అండ్ గోల్డ్ పార్క్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# 15 మంది ప్రభుత్వ ఉద్యోగులపై ఏసీబీ కేసులు నమోదు..

అవినీతి నిరోధక శాఖ చేపట్టిన దాడులలో మార్చి నెలలో 15 కేసులు నమోదు చేసి విచారించినట్లు ఏసీబీ డైరెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు మార్చి నెల వివరాలు వెల్లడిస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. 12 ట్రాప్ కేసులు, 2 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 1 తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. ఒక ఔట్ సోర్సింగ్ ఉద్యోగితో సహా పదిహేను మంది ప్రభుత్వ ఉద్యోగులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు పేర్కొన్నారు.

ఏసీబీ తనిఖీల్లో రెవెన్యూ, హోం, ఎంఏయుడి, ఇంధనం, విద్య, ఆరోగ్యం, వైద్య, రవాణా, వ్యవసాయం, సహకారం వంటి వివిధ తోటి విభాగాల ట్రాప్ కేసులో రూ.3లక్షల 28వేల మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జనవరి–మార్చి త్రైమాసికంలో 52 కేసులను నమోదు చేసిందని, 37 ట్రాప్ కేసులు, 4 అసమాన ఆస్తుల కేసులు, 4 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 3 రెగ్యులర్ ఎంక్వైరీలు, 1 సర్ప్రైజ్ చెక్ , 3 డిస్క్రీట్ ఎంక్వైరీలు చేసినట్లు తెలిపారు. 6గురు అవుట్సోర్సింగ్ ఉద్యోగులుతో పాటు, 55 మంది ప్రభుత్వ ఉద్యోగులను అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు తెలిపారు.

## సత్వర చర్యల్లో ప్రథములుగా విప్ ఆది శ్రీనివాస్

**- నూతన బోరు మోటార్ అందజేత**

**- ఆది శ్రీనివాస్ కు బొల్లారం గ్రామస్తుల ప్రత్యేకంగా కృతజ్ఞతలు**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం గ్రామానికి నీరు సరఫరా చేసే బోరు మోటారు కాలిపోయిన నేపథ్యంలో బుధవారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఫోన్ చేసి సమాచారం అందించగా తక్షణమే స్పందించి,24 గంటల లోపే నూతన బోరు మోటార్ పంపించి,ప్రజలపై తన ప్రేమను చాటుకున్నారు.ఈ సందర్భంగా బొల్లారం గ్రామ ప్రజలు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అధిల్ పాషా, బొల్లారం గ్రామ మాజీ సర్పంచ్ ఇరువాల మల్లేశం, బుర్ర నారాయణ, సుద్దాల ఖైలాసం, మురుగం అనిల్, పర్శరాం, అశోక్, టెంకురాల, బాలసాని శ్రీనివాస్, దశరథం, రణధీర్ రెడ్డి, గోవర్ధన్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చల్మెడ



వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను గురువారం వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మర్యాదపూర్వకంగా కలిసి వేములవాడ రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కేసీఆర్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో చల్మెడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నిర్వహణ నేపథ్యంలో... ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ముఖ్య నేతలతో సన్నాహక సమావేశాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించి, పలు కీలక అంశాలు చర్చించారు.

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ సభ్యుల బృందానికి అధికారుల ఘన స్వాగతం



వేములవాడ, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన నేపథ్యంలో వేములవాడ రాజన్నను దర్శించుకునేందుకు గురువారం వేములవాడ కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమీషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్ ,రేణికుంట్ల ప్రవీణ్ లకు రాజన్న ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్ ఆలయ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. వీరి వెంట స్థానిక తహశీల్దార్ విజయ ప్రకాష్, ఆలయ ఏ ఈ ఓ అశోక్, జిల్లా అధికార యంత్రాంగం ఉన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన కోలా ఆనంద్



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి పట్టణ బీజేపీ కార్యాలయంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 345వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ భరత జాతి ముద్దుబిడ్డ వీరత్వం పరాక్రమానికి ప్రతీకగా భావించే ఛత్రపతి శివాజీ మహారాజా 345వ వర్ధంతిని ఈరోజు దేశమంతా ఘనంగా జరుపుకుంటున్నారన్నారుఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలోనే గొప్ప యోధుడని, సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేర్లలో ఛత్రపతి శివాజీ పేరుకు ఎంతో ప్రత్యేకత ఉంది. ఆయన పేరు వింటేనే హిందూ మతం ఉత్సాహంతో ఉప్పొంగిపోతుందని కోలా ఆనంద్ ఉద్ఘాటించారు. చిన్నతనంలోనే మొఘలుల దాడులలో హిందూ మతం అంతరించి పోతుందని వారితో యుద్ధంలో ఓడిపోయి అందరూ చేతులెత్తేసిన రోజులలో శివాజీ మహారాజు మండే నిప్పు కణికలా దూసుకొచ్చాడు. మొగల్ రాజులతో ఎంతో వీరోచితంగా పోరాడాడు. అందుకే హిందూమతాన్ని కాపాడిన ఘనత ఒక్క మరాఠా మహారాజు శివాజీకే దక్కుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.అందుకే ఆ యోధుడి వర్ధంతిని భారతదేశ వ్యాప్తంగా ఒక వేడుకలా జరుపుకుంటారు. ముఖ్యంగా మహారాష్ట్రలో ఒక పండుగలా నిర్వహిస్తారు.అంతటి గొప్ప వీరయోధుడు. ఆయన పుట్టినప్పటి నుంచి వీర మరణం పొందే వరకు అనేక ఘనమైన విజయాలు సాధించారని కోలా ఆనంద్ తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్.జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, కుప్ప ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, బాగీర్తి వెంకటేష్, టి. నరేష్, కునాటి నాగరాజు, సొట్ట సుకుమార్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, మద్దు వాసు యాదవ్, కోనేటి అయ్యప్ప, అమర్నాథ్, భరత్ కుమార్ నాయుడు, సజ్జ హరీష్, శ్రీపురం సుధాకర్, పుచ్చకాయలు రమేష్, చొక్కాని రవిచంద్ర, కటికం చెందు, నరేష్ రాయల్, సింగమాల గిరిధర్ సాయి, శ్రీకర్ నాయుడు, కయ్యూరు తులసీ, వెంగళతూరు నాని, చైతన్య, సిద్ధూ, టి. రాజా, పవన్, అనిల్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ప్రథమంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిన ప్రజా ప్రభుత్వం

**- అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా సంక్షేమపథకాలు అమలుద- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం**

**- బోయినపల్లి మండల కేంద్రంలో సన్నబియ్యం,సీ.ఎం.ఆర్. ఎఫ్.చెక్కులు పంపిణీ**







బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీకి దేశంలో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలో గురువారం రేషన్ దుకాణంలో చొప్పదండి ఎమ్మెల్యే సత్యం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని ఎమ్మెల్యే సత్యం పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్ట మొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 17,263 రేషన్ దుకాణాల్లో రెండు లక్షల 91 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. దాదాపు 60 వేల ఉద్యోగాలను తమ ప్రభుత్వం భర్తీ చేసిందని గుర్తు చేశారు.మహిళల అందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. సన్న ధాన్యం పండించే రైతులకు క్వింటాల్ కు అదనంగా రూ.500 బోనస్ అందజేస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.అనంతరం మండలానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు రూ.10,44,500 విలువగల చెక్కులను పంపిణీ చేశారు.

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ...**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 345 రేషన్ దుకాణాల ద్వారా లక్షా 70 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు 3275 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# మంథనిలో మెడికల్ షాపులను తనిఖీలు చేసే అధికారులు కరువైనారు?

**- నాసిరకం మందులతో వ్యాపారం చేస్తున్న మెడికల్ షాపు యజమానులు .**

**- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మెడికల్ షాపులు.**

మంథని ( ప్రశ్న న్యూస్) జిల్లాలో ఔషధ నియంత్రణ పరిధిలో మెడికల్ షాపు వారు వ్యాపారం చేస్తున్న యజమానులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడికల్ షాపుల యజమానులను అధికారులను పకడ్బందీగా హెచ్చరించినారు. నకిలీ మందుల షాపు వారిని అధికారులు చూసి చూడనట్టు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. పేద ప్రజల ప్రాణాలకు ముప్పు ఉందని తెలిసి కూడా ఈ వ్యవహారాన్ని అంతటిని పట్టించుకునే అధికారులే కరువైనారు. ప్రజాపాలన లో ఉచిత వైద్య ఆరోగ్యాన్ని అందించే ప్రజా ప్రభుత్వ శాఖలు కనుమరుగైపోతున్న. తరుణంలో ఔషధాల నియంత్రణ దక్షిణ భారతదేశం నియంత్రణ అధికారి అథారిటీ హైదరాబాద్ కేంద్రంగా పర్యవేక్షణ జరుగుతున్నప్పటికీ. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మెడికల్ షాపుల పర్యవేక్షణ నియంత్రణ అధికారి కరీంనగర్ హెచ్ఎంఎస్ డ్రగ్ ఇన్స్పెక్టర్, జగిత్యాల డ్రగ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో మెడికల్ షాపులు ప్రజలకు అందుబాటులో ఉండడానికి వీరి అనుమతి అవసరం. కానీ నాసిరకం మందులతోటి పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. దీనిని ఇకనుంచి అయినా గమనించి పేద ప్రజలకు మేలు జరిగే విధంగా అధికారుల పర్యవేక్షణలో తనిఖీలు నిర్వహిస్తే. నాసిరకం మందులను అరికట్టడానికి ఇది ఒక మంచి సువర్ణ అవకాశం. ఇట్టి మందులను జిఎస్టి పన్ను ప్రభుత్వానికి చెల్లించకుండా నాసిరకం మందులను గోదాములలో నిలువ ఉంచుకొని పేద ప్రజలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటూ కోట్లకు పడగలెత్తుతున్నారు. ఈ తతంగమంతా చూసి కూడా అధికారులు తనిఖీలు చేయకుండా పేద ప్రజల ప్రాణాలను గాలికి వదిలేసి పట్టించుకోవడం లేదంటే అధికారులకు ఏమైనా ముడుపులు ముడుతున్నాయా? అని ప్రజలు రకరకాలుగా దీనిపై చర్చించుకుంటున్నారు. ఆరోగ్యశాఖ మంత్రి లేదా, మంత్రి శ్రీధర్ బాబు స్పందించి అధికారులను మందలించి నాసిరకం మందుల అరికట్టి పేద ప్రజల ప్రాణాలను కాపాడవలసిందిగా ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. ఉన్నత అధికారులు సూచనలు సలహాలు పాటించకుండా. పేద ప్రజల ఆరోగ్యాలను కాపాడవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. అట్లాగనే ఒకవేళ పేద ప్రజలను గమనిస్తూ ఉచిత ఆరోగ్య%శీ% వైద్యము ఏర్పాటు విధానమే తమ లక్ష్యమని ప్రజా ప్రభుత్వము ముందుకు వచ్చింది. ఎన్నికలలో కూడా మొదటి హామీ పేద ప్రజల వైద్య ఆరోగ్యమే అని ప్రకటనలు చేసింది. జిల్లా కలెక్టర్ స్పందించి పేద ప్రజల ఆయురారోగ్యాలను కాపాడవలసినదిగా ఉందని ప్రజలు విశ్వసిస్తున్నారు. ప్రజల రక్త మాంసాలతోటి ఎండలో ఎండి వానకు తడిసి వారు ఇచ్చిన డబ్బులను పన్నుల రూపంలో కడితే. ప్రభుత్వ అధికారులు జీతాలు తీసుకొని ప్రజల బాగోగులను



పట్టించుకోవడం మానేశారు. ఇకనుంచి అయినా ప్రతి అధికారి పర్యవేక్షణ ఉండాలని పేద ప్రజలు కోరుతున్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు.

**- గర్భిణీ స్త్రీల వివరాలను పకడ్బందీగా ట్రాకింగ్ చేయాలి.**

**- ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి.**

**- అంతర్గాం లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్. కోయ శ్రీహర్ష.**





మంథని ( ప్రశ్న న్యూస్) పెద్దపెల్లి జిల్లాలోని అంతర్గాం మండలం లోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. కలెక్టర్ అంతర్గాం మండలంలో విస్తృతంగా పర్యటించారు. అంతర్గం మండల రెవెన్యూ అధికారి కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆఫ్ లైన్ దరఖాస్తులను స్వీకరించాలని, వాటిని ఆన్ లైన్ లో పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.ఉపాధి హామీ పనులకు సంబంధించి లేబర్ సంఖ్య పెంచాలని, కార్మికులకు ఉపాధి హామీ కూలీ వేతనాలు ఎటువంటి ఆలస్యం లేకుండా జమ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పై అధిక దృష్టి సాధించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీల వివరాలు ట్రాకింగ్ పకడ్బందీగా జరగాలని అన్నారు. 102 వాహనాలు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం గర్భిణీ స్త్రీలను చెకింగ్ కు తీసుకొని రావాలని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ఉచిత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఔట్ పేషెంట్ సేవలు మరింత మెరుగయ్యేలా చూడాలని అన్నారు. ఆసుపత్రిలో మెడిసిన్ రీజిస్టర్ పక్కాగా మెయింటేన్ చేయాలని, వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ఎన్.సి.డి నిర్ధారణ సర్వే సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలు ఉండే విధంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. తెలుగు ఆంగ్లం, చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని, చిన్న చిన్న గణిత లెక్కలు చేయాలని, ఆ దిశగా నూతన రీతిలో విద్యార్థులకు బోధన పద్ధతి జరగాలని అన్నారు. మండలి రెవెన్యూ అధికారి కార్యాలయంలో రికార్డుల నిర్వహణ కట్టుదిట్టం చేయాలని అన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపిడిఓ వేణు మాధవ్, వైద్యాధికారి డాక్టర్ ఉదయ కిరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ పాదయాత్ర



కూకట్ పల్లి (ప్రశ్నన్యూస్) 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ లో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాదయాత్ర చేశారు.గురువారం డివిజన్ పరిధిలోని వెంకట పాపయ్య నగర్ లోని డ్రైనేజ్, రోడ్లకు సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన కార్పొరేటర్ అధికారులు ఎ.ఇ శ్రావణి,కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించి, మాట్లాడుతూ వెంకటపాపయ్య నగర్ కాలనీలో కొంతమేర డ్రైనేజీ లైన్, డ్రైనేజీ లైన్ పూర్తయిన సీసీ రోడ్లకు ప్యాచ్ వర్క్ పనులు పూర్తిచేయవలసి ఉంది కాబట్టి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో పనులు పూర్తిచేస్తామని కాలనీ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, జూపల్లి జనార్దన్ రావు, దేవేందర్ రావు, నరసింహులు, జీవన్ రెడ్డి, విక్కీ, ఎల్లయ్య, వెంకటస్వామి గౌడ్, అశోక్, వెంకట్ రెడ్డి, అంకంరావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి మించి ఉపాధి కల్పన

**- నిర్దేశించిన లక్ష్యం 120 లక్షల పని దినాలు, సాధించిన లక్ష్యం 124.67 లక్షల పని దినాలు**

**- రోడ్డుసదుపాయాలులేని 17 గిరిజన ఆవాసాలకు రూ. 21.89 కోట్లతో 22.18 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం**

**అనకాపల్లి (ప్రశ్న న్యూస్)** 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఉపాధిహామీ పథకం ద్వారా నిర్దేశించిన 120 లక్షల పని దినాల లక్ష్యాన్ని అధిగమించి 124.67 లక్షల పని దినాలను కల్పించడం ద్వారా రాష్ట్రంలో ఆరవస్థానంలో నిలిచిందని కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. జిల్లాలో 124.67 లక్షల పని దినాలను కల్పించడం ద్వారా ఉపాది హామీ కూలీలు 350 కోట్ల రూపాయలు వేతనాల రూపంలో లబ్ధిపొందారని, కూలీలకు సగటు రోజువారీ వేతనంగా 281 రూపాయలు చెల్లించి రాష్ట్రంలో నాలుగవ స్థానంలో నిలిచిందన్నారు. ఈ సంధర్బంగా ఉపాధిహామీ పథకం అధికారులు, సిబ్బంది, వివిధశాఖల అధికారులను అభినందించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అనకాపల్లి జిల్లాలో 2024-25 సంవత్సరంలో అభివృద్ధి, ఉపాధి కల్పన, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో నిర్దేశించిన లక్ష్యాల్లో సాధించిన ప్రగతిని తెలియజేస్తూ, మెరుగైన పనితీరుతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 127 లక్షల పని దినాలలక్ష్యంను అధిగమించి మొదటి స్థానంలో నిలిచేందుకు కృషిచేయాలని ఉపాధిహామీ పథకం అధికారులకు కలెక్టరు తెలిపారు. జిల్లాలో ఉపాధిహామీ పథకంలో భాగంగా 1648 రైతులకు చెందిన 1830 ఎకరాలలో పండ్ల తోటల పెంపకము చేపట్టడం ద్వారా లబ్ధిపొందారు. 120 ఎకరాల ప్రభుత్వ భూములలో కొబ్బరి మొక్కలు నాటడం జరిగింది అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా 745 గోకులంషెడ్లు, రూ. 181.22 కోట్లరూపాయలతో 229.09 కిలోమీటర్ల సి.సి. మరియు బిటిరోడ్లు నిర్మాణం, రూ. 24.95 కోట్ల రూపాయలతో 308 పాఠశాలలకు ప్రహారీల నిర్మాణం, 1.67 కోట్ల రూపాయలతో 89 నర్సరీలు, 13 కోట్ల రూపాయలతో 44 పట్టుపరిశ్రమ పనులు మంజూరు చేయడం జరిగినది. రోడ్డుసదుపాయాలులేని 17 గిరిజన ఆవాసాలకు 21.89 కోట్ల రూపాయలతో 22.18 కిలోమీటర్ల రోడ్డును మంజూరు చేయడం జరిగినది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 127 లక్షల పని దినాలులక్ష్యంగా, వీటిలో ప్రాధాన్యత పనులైన పశువుల త్రాగే నీటి తొట్టెలు 215, పంట సంజీవని 7200, పంట కాలువల పునరుద్ధరణ 451.50 కిలోమీటర్లు, సాగునీటి పారుదల మెరుగుదల కోసం చెరువుల సమగ్ర అభివృద్ధి 977 పనులను మంజూరుచేసి, పనులన్నింటిని ఏప్రిల్ 1వ తేదీన ప్రారంభించి పూర్తిచేయాలని ఆదేశాలు జారీచేయడం జరిగింది.



# సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీలో కొత్త టెక్నాలజీ ఉపయోగించాలి: ఎస్పి అశోక్ కుమార్

- నేర నియంత్రన,పరిశోధనలో టెక్నికల్ నాలెడ్జ్ వాడాలి
- ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రోత్సాహకంగా ప్రశంస పత్రాలు
- జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో క్రైమ్ మీటింగ్
- గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై ఎన్ డి పి ఎస్ ఆక్ట్

**జగిత్యాల జిల్లా బ్యూరో(ప్రశ్న న్యూస్)** సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. నేర నియంత్రణలో బాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని అన్నారు. దొంగతనాలు జరగకుండా రాత్రి పూట గస్తి బీట్లు, పెట్రోలింగ్ నిర్వహించాలని అన్నారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే, గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై ఎన్ డి పి ఎస్ ఆక్ట్ కింద కేసులు నమోదు చేసి రవాణా ను పకడ్బందీగా నియంత్రించాలన్నారు. విధి నిర్వహణలో



ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమ%శీ% లో అదనపు ఎస్పి భీమ్ రావు, డిఎస్పి లు రఘు చంధర్, రాములు, రంగా రెడ్డి, సిసిఎస్,ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీఖాన్, శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సి.ఐ లు ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# ఎలివేటెడ్ కారిడార్ల పై అపోహలు వద్దు ఎమ్మెల్యే

- గ్రామ సభలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రజల పక్షాన
- వీలైనంత త్వరగా ప్రజలకు న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులకు సూచన
- అందురు సహకరిస్తేనే సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధి చెందుతుంది
- స్పెషల్ వేదికలతో అభ్యంతరాలు దూరం చేయండి



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ల రాకతో ప్రజలకు రాకపోకలు తేలుకౌతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి తాండ్ బండ్ బోయిన్ పల్లి జంక్షన్ ల మీదుగా ఆర్మీ కి సంబంధించిన డైరీ ఫాం రోడ్డు మీదగా 5:3 కిలో మీటర్ల దూరం వరకు 1,580 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ఏడాది మార్చ్ లో కండ్లకోయలో సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. 5:3 కిలో మీటర్ల నిర్మాణాంలో ,4:6 కిలో ఎత్తుగా 0:6 కి మీ సోరంగంగా ఉంటుంది. 6 లెన్ల కారిడార్ లు 131 పిల్లర్లు ఉంటాయి. ట్రిఫిక్ సజావుగా సాగేందుకు సాగుతుంది. బోయిన్ పల్లి చౌరస్తాలో సమీపంలో నిర్మాణానికి ఇరువైపులా రెండు ర్యాంపులు కూడా నిర్మించనున్నారు. అలాగే ప్యారడైజ్ చౌరస్తా నుంచి శామీర్ పెట్ వరకు ఓఆర్ఆర్ జంక్షన్ (ఎస్ హెచ్:1) 18:12 కిలో మీటర్ల మేర మరో ఎలివేటెడ్ కారిడార్ల ప్లాన్ చేస్తున్నారు ప్రభుత్వం. 3619 కోట్లతో పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఏడో వార్డులో టిచర్స్ కాలనీ కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం చేయలేని పనిని కాంగ్రెస్ పార్టీ చేసిందని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేర్కొన్నారు. 200 ఫిట్ల మేర భూసేకరణ పై అభ్యంతరం: ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో మరో విషయం వెలుగులోకి వచ్చింది. గతంలో నోటిఫికేషన్ విడుదల అయ్యి, ప్రాజెక్టుల నిర్మాణం కోసం చిరాస్థులు సేకరించేందుకు హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎలివేటేడ్ కారిడార్ ల ప్రాజెక్టు డిజైనింగ్ ప్రకారం రెండు వైపులా రెండు వందల ఫీట్లు వెడల్పుతో బహుళ అంతస్తుల భవనాలు సేకరించేందుకు ప్రణాళికలు తయారు చేశారు. ఇందులో భాగంగా భూసేకరణ కోసం జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తూ, నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. అలాగే ఆరు లేన్ల భారీ రోడ్లు కోసం రెండు వైపులా కలిపి 200 ఫీట్లు మేర వెడల్పుతో భూములను సేకరిస్తున్నారు అధికారులు. స్థానిక ప్రజల నుంచి వ్యతిరేక గళం గ్రామ సభలో వినిపిస్తోంది. వంద ఫీట్లు మేర భూసేకరణ చేయకూడని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే సభలో రెవెన్యూ అధికారులు మాత్రం రెండు వందల ఫీట్లు వెడల్పుతో ఎలివేటెడ్ కారిడార్ల రూపకల్పన జరుగుతే రాకపోకలు సాఫీగా జరుగుతుంది ప్రజలకు వివరించారు. రాజ్యలక్ష్మి బాధితురాలు: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న రాజీవ్ రహదారి ఆనుకొని తన చిరాస్థి ఉన్నట్లు, అలాగే తనతో పాటు "డీ"బ్లాక్ లో ఉన్న ఇరవై మంది ఉన్నారు. వారికి ఎలాంటి సమాచారం లేదని, అసలు ఎంత భూమి తీసుకుంటారు, నష్టపరిహారం కింద ఎం న్యాయం జరుగుతుందని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు ఐదు సార్లు సమావేశం ఏర్పాటు చేసిన కూడా బాధితులకు మాత్రం సమాచారం లేకపోవడం నిజంగా శోచనీయమని బాధితురాలు రాజ్యలక్ష్మి ఆవేదన వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ వివరణ: ఈ గ్రామ సభ చివరి సమావేశం కావాలని ఆయన ఆశించారు. ఎందుకంటే ప్రజలు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది, అదిగాక రెవెన్యూ అధికారులు రాజీవ్ రహదారి, నాగపూర్ హైవే మీద ఉన్న బహుళ అంతస్తుల సేకరణ విషయంలో ఆ సర్వే నెంబర్లను ఎస్ఆర్వో కార్యాలయంలో బ్లాక్ చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే నష్టపోయిన ఆస్తికి నష్టపరిహారం ఎంత వస్తుందో తెలియక తికమక పడుతున్నారు. దయచేసి రెవెన్యూ అధికారులు తిరుమల గిరి మండల్ కార్యాలయంలో ఓ వేదిక ఏర్పాటు చేసి ప్రజల అపోహలకు చెక్ పెడుతూ, వారికి న్యాయం చేయాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు ఎమ్మెల్యే శ్రీ గణేష్. ఈ కార్యక్రమంలో డిఆర్వో వేంకట చారి, మనోహర్ ఓఎస్డీ, హెచ్ఎండిఏ,అప్పర్ణ ఎల్ఏఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, సత్యప్రసాద్ డిఈ, అశోక్ కుమార్ తిరుమల గిరి ఎమ్మార్వో, వేంకటేశ్వర్ తిరుమల గిరి సర్వేయర్, రమేష్ తిరుమల గిరి డివిజన్ ఏసీపీ, రాజేశ్వరరావు కంటోన్మెంట్ ఏఈ, టిచర్స్ కాలనీ అధ్యక్షుడు బిక్షపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు నాగినేని సరిత, బద్రి యాదవ్, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ సభ్యులు శరత్, టిఎమ్మార్పిఎస్ మీడియా కో-కోర్డినేటర్ ఇటుక గోపి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ప్రిసిపాల్‌ని వేధిస్తే సహించం

**హైదారాబాద్(ప్రశ్న న్యూస్)** ఒక దళిత మహిళ పట్ల అసభ్యంగా మాట్లాడుతూ తనని అవమానిస్తూ కూడా తనను బలుపశువు చేస్తున్నారని నేషనల్ అంబేద్కర్ సేన స్టేట్ ప్రెసిడెంట్ రాజేష్ పేర్కొన్నారు . కొంతమంది ఏం స్వరూప రాణి వృత్తి ప్రిన్సిపాల్ తన అనుభవం 20 సంవత్సరాల నుండి తను ఎంతో మంచి పేరు ప్రత్యస్థలు తెచ్చుకున్న వ్యక్తి ఈ మధ్యకాలంలో తనమీద లేనిపోని ఆరోపణలు కొన్ని పత్రికలలో వస్తున్నాయని కలెక్టర్ ఆదేశాల లేనిది ఎవరు కూడా స్కూలు లోపలికి అనుమతించకూడదని కలెక్టర్ చెప్పినప్పుడు తను తన యొక్క ఉద్యోగరీతిలో ఎవరు తెలియని కూడా రాణి లేదు దాన్ని కూడా తప్పు కాబట్టి తప్పుడు ప్రచారాలు చేసి తను మానసికంగా ఇబ్బంది గురి చేస్తున్నారు. అదేవిధంగా అక్కడ పని చేస్తున్నటువంటి ఔట్ స్టోర్ ఉద్యోగస్తులు దీనిమీద తప్పుడు ప్రచారాలు చేస్తూ తన మంచితనాన్ని వారు దుష్ట ప్రచారాలు చెడుగా చేస్తున్నారు. తను ప్రిన్సిపాల్ గా వృత్తిలో ఎంతో మంచి ప్రదేశం ప్రతిష్టలు తెచ్చుకున్న వ్యక్తి తన పిల్లల్ని కూడా స్కూల్లో తన సొంత పిల్లల్లాగా చూసుకుంటూ వాళ్లకి ఎలాంటి కష్టాలు వచ్చినా కూడా నేనున్నాను అని చెప్పి ధైర్యం చెప్పే మంచి వ్యక్తి స్వరూప రాణి కానీ ఒక దళిత మహిళలని ఈ విధంగా కించపరిచే విధంగా అవమానించే విధంగా చేయటం కరెక్ట్ కాదన్నారు. అవసరమైతే నేను పక్షాన మా దళిత సంఘాల అందరం కలిసి కూడా త్వరలో ముఖ్యమంత్రి ని లేకుండా సంక్షేమ అధికారులను కూడా కలిసి ఎవరైతే ఈ యొక్క దళిత మహిళలని తప్పుడు ప్రచారాలు చేస్తూ ఆమె మానసికాన్ని మంచితనాన్ని ఇబ్బంది పెడుతున్న వాళ్ళ మీద చర్య తీసుకునే విధంగా కూడా మేము చేస్తామని ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి అని హెచ్చరించారు. దళితుల మహిళల పట్ల వస్తే మాత్రం ఏ ఒక్కరిని కూడా వదిలిపెట్టేది లేదు ఆ వెనకాల అన్ని కుల సంఘాలు కూడా ఏకమై అవసరమైతే ఇలాంటి తప్పుడు ప్రచారం చేసిన వారిని సంక్షేమ సస్పెండ్ చేసే విధంగా చేయాలని మీ ముఖ్యమంత్రి కి కూడా త్వరలో విన్నపం పత్రం లాగా సమర్పిస్తామని రాజేష్ తెలిపారు.



### భవిష్యత్తులో మరిన్ని

# విజయాలు సాధించాలి

- జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి
- కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆకాంక్ష



**పార్వతీపురం (ప్రశ్న న్యూస్)** అంతర్జాతీయ పారా అథ్లెట్ బ్లైండ్క్రీడాకారిణి కుమారి కిల్లక లలిత భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆకాంక్షించారు. తాను సాధించిన విజయాలతో జిల్లాకు మంచి పేరు వచ్చిందని,భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి జిల్లా పేరును ఇనుమడింప చేయాలని ఉద్బోధించారు. పారా అథ్లెట్ క్రీడాకారిణి కుమారి లలిత అభినందన కార్యక్రమం జిల్లా కలెక్టరు ఛాంబరులో గురువారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా ఆమెను దుస్సాలువతో కలెక్టర్ ఘనంగా సత్కరించి, రన్నింగ్ షూస్ ను బహూకరించారు. వైకల్యం శరీరానికే గాని మానసికంగా కాదని, ఇటువంటి వారిని ప్రోత్సహిస్తే, ఇతర క్రీడాకారులకు తీసిపోరని కలెక్టర్ కొనియాడారు. ఆమె మరిన్ని విజయాలు సాధించేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. గుమ్మలక్ష్మిపురం మండలం గొల్లలంక గ్రామానికి చెందిన లలిత తల్లితండ్రులు బోర్జ, సీతమ్మలను కలెక్టర్ ముందుగా అభినందించారు. ఆమెలోని క్రీడా తపనను గుర్తించి, సరైన ప్రోత్సాహం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముందుగా ఆమె సాధించిన పతకాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కిల్లక లలిత క్రీడా ఆణిముత్యం అని కొనియాడారు. 2023లో హాంగ్‌జౌ, చైనాలో జరిగిన ఆసియా పారా గేమ్స్‌లో 100 మీటర్ల పరుగులో రజత పతకాన్ని, మొరాకోలోని మర్రకెచ్‌లో జరిగిన 7వ ప్రపంచ పారా అథ్లెటిక్ గ్రాండ్ ప్రిక్స్‌లో పాల్గొని వరుసగా 1500 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందెం లలో రెండింటిలోనూ 5వ స్థానాన్ని కైవసం చేసుకున్నారని అన్నారు. అదే ఏడాది బెంగళూరులో జరిగిన 5వ ఇండియన్ ఓపెన్ పారా అథ్లెటిక్స్ ఇంటర్నేషనల్ ఛాంపియన్ షిప్‌లో 1:10 నిమిషాల్లో 400 మీటర్లు, 6:18 నిమిషాల్లో 1500 మీటర్లు పరుగు పందెంలో విజయం సాధించి కాంస్య పతకం సాధించారని, 2025 మార్చి 11-13 వరకు న్యూఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిక్స్‌లో 400 మీటర్లలో బంగారు పతకం, 1500 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకాన్ని సాధించినట్లు కలెక్టరుకు వివరించారు. 2018 నుంచి నేటి వరకు పతకాలు సాధించిన విషయాన్ని తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎం. మురళి మోహన్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు డి.టి.గాంధీ, క్రీడా ప్రాధికార సంస్థ శిక్షకులు, పీడి,పీఈటి అసోసియేషన్ల సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ

# రానున్న ఎన్నికల్లో సత్తా చాటాలి

- కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క



**ములుగు (ప్రశ్న న్యూస్)** ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి అధ్యక్షతనలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క విచ్చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే పార్టీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 6 కేజీల చొప్పున సన్నబియ్యాన్ని ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకున్న పార్టీ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీనే, బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కూడా 1100 కు గ్యాస్ సిలిండర్ ఇస్తున్నారు మన ప్రజా ప్రభుత్వంలో 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం అదేవిధంగా వరి వేస్తే ఉరే అని గతంలో అధికారంలో ఉన్న పార్టీలు చెబితే మన ప్రజా ప్రభుత్వంలో సన్నాలకు 500 రూపాయలు బోనస్ గా కూడా ఇస్తూ వరి సాగును ప్రోత్సహిస్తున్నాం

మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నాం, మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నాం మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం గా పనిచేస్తున్నది మన ప్రభుత్వం గత పది ఏళ్లలో ఇవ్వని ఉద్యోగాలు ఏడాదిన్నర కాలంలోనే ప్రజా ప్రభుత్వం ఉద్యోగ నియమాకాలు ఇచ్చింది అదేవిధంగా రాజీవ్ యువ వికాసం ద్వారా వేల మంది నిరుద్యోగులకు బాసట గా నిలువబోతుంది, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం గల్లీలో రోడ్లు కరెక్టుగా ఉండాలని వేలకోట్ల రూపాయలతో నూతన సీసీ రోడ్లను మంజూరు చేసాం అభివృద్ధిలో పరుగులు పెడుతున్న ప్రజా ప్రభుత్వం రానున్న స్థానిక ఎన్నికల్లో నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలను కార్యకర్తలు నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్తూ వాడ వాడ నా గడపగడప నా సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని కార్యకర్తలకు పిలుపునిస్తూ గ్రామాలలో ఉన్న సమస్యలను అందరూ కలిసికట్టుగా తన దృష్టికి తీసుకువచ్చిన వాటిని పరిష్కారం చేస్తానని మరొకసారి తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ భాను రవిచందర్ తో పాటు అన్ని అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మండల సీనియర్ నాయకులు తదితరులు హాజరయ్యారు



## గృహ హింస కేసు.. బాంబే హైకోర్టును
# ఆశ్రయించిన హన్సికా మోత్వానీ

టాలీవుడ్ నటి హన్సికా మోత్వానీ బాంబే హైకోర్ట్‌ను ఆశ్రయించింది. తనపై నమోదైన గృహ హింస కేసును కొట్టివేయాలని కోరుతూ బాంబే హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసింది. గతేడాది ప్రశాంత్ మోత్వానీ (హన్సికా మోత్వానీ సోదరుడు) భార్య ముస్కాన్ నాన్సీ హన్సిక కుటుంబంపై గృహ హింస కేసును నమోదు చేసిన విషయం తెలిసిందే. 2024న డిసెంబర్ 18న ముంబైలోని అంబోలి పోలీస్ స్టేషన్‌లో ఈ ఫిర్యాదు నమోదైంది.ఇందులో హన్సికా, ఆమె తల్లి మోనా మోత్వానీ తన భర్తతో వివాహం, రిలేషన్‌షిప్ విషయంలో జోక్యం చేసుకొని మనస్పర్థలు వచ్చేలా చేశారని ముస్కాన్ ఆరోపించింది. తన భర్త గృహ హింసకు కూడా పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో తాను బెల్ ఫాల్సీ అనే నాడీ సంబంధిత రుగ్మత (పక్షవాతం) బారిన పడ్డానని చెప్పింది ముస్కాన్ . హన్సిక, అత్త ఆస్తి లావాదేవీలకు సంబంధించి మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపింది.అయితే ఈ కేసు విషయంలో హన్సికా, ఆమె తల్లి జ్యోతి మోత్వానీ తమపై నమోదైన సెక్షన్ 498A కేసును రద్దు చేయాలని బాంబే హైకోర్టును ఆశ్రయించారు.

ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సరంగ్ కోట్వాల్, జస్టిస్ SM మోడక్‌లతో కూడిన ధర్మాసనం ముస్కాన్ నాన్సీకి నోటీసులు జారీ చేసి తదుపరి విచారణను జూలై 3కి వాయిదా వేసింది.ముస్కాన్ నాన్సీ జేమ్స్ టీవీ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. “మాతా కీ చౌకీ” సీరియల్‌లో నటించి స్టార్ అయిన ఈ భామ 2021లో ప్రశాంత్ మోత్వానీని వివాహం చేసుకుంది. అయితే ఈ జంట 2022లోనే విడిపోవాలని నిర్ణయించుకుంది. కానీ సడన్‌గా నాన్సీ 2024 డిసెంబర్‌లో మోత్వానీ కుటుంబంపై గృహ హింస కేసు పెట్టడంతో ఈ విషయం సంచలనంగా మారింది. గృహ హింస కేసులో హన్సికా, ఆమె తల్లి జ్యోతి మోత్వానీ కేసు నమోదు అవ్వగా.. గత ఫిబ్రవరి ముంబై సెషన్స్ కోర్టు నుండి ముందస్తు బెయిల్ పొందారు.

## సిద్ధు జొన్నలగడ్డ
# ‘జాక్’ ట్రైలర్ రిలీజ్




యువ కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ తాజాగా నటిస్తున్న చిత్రం జాక్ కొంచెం క్రాక్ అనేది ట్యాగ్‌లైన్. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకి శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే మువీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే సిద్ధు జొన్నలగడ్డ జాక్ అనే ప్రయివేట్ స్పై ఏజెంట్‌గా నటించబోతున్నట్లు తెలుస్తుంది.



# అన్ని ప్రశ్నలకు సమాధానం!

ఈ ఏడాది మొత్తం వరుస సినిమాలతో బిజీబిజీగా గడపనున్నారు అగ్ర హీరో ఎన్టీఆర్. ఇప్పటికే తొలి హిందీ స్ట్రెయిట్ చిత్రం ‘వార్–2’ షూటింగ్‌ను పూర్తి చేసుకున్నారు. త్వరలో ‘కేజీఎఫ్’ ఫేమ్ ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమా కోసం సిద్ధమవుతున్నారు. ‘దేవర–2’ సైతం ఈ ఏడాదిలోనే సెట్స్‌మీదకు వెళ్లనుంది. సోలో హీరోగా ఎన్టీఆర్ కెరీర్‌లోనే ‘దేవర’ బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. దీంతో సీక్వెల్‌పై అభిమానులు భారీ అంచనాలను పెట్టుకున్నారు. దర్శకుడు కొరటాల శివ ప్రస్తుతం ఈ స్క్రిప్ట్‌పై తన టీమ్‌తో పనిచేస్తున్నారు.ఇదిలావుండగా ఇటీవల ‘దేవర’ సినిమా జపాన్ రిలీజ్ నేపథ్యంలో అక్కడకు వెళ్లి అభిమానులను కలుసుకున్నారు ఎన్టీఆర్. స్థానిక మీడియాతో కూడా ముచ్చటించారు. ఈ నేపథ్యంలో ‘దేవర–2’ గురించి ఆయన ఇచ్చిన అప్‌డేట్ ఆసక్తికరంగా మారింది. ఈ సీక్వెల్‌లో వర పాత్ర గురించి ప్రేక్షకులు ఎక్కువగా తెలుసుకుంటారని, అసలు దేవరకు ఏమైంది అనే బ్యాక్‌స్టోరీకి సమాధానం కూడా సీక్వెల్‌నే ఉంటుందని, అనేక ప్రశ్నలకు సమాధానంగా రెండో భాగం నిలుస్తుందని ఎన్టీఆర్ పేర్కొన్నారు. ఈ తాజా అప్‌డేట్‌తో సీక్వెల్ ఎప్పుడు పట్టాలెక్కుతుందోనని అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

## గూస్‌బంప్స్ వచ్చేలా అక్షయ్ కుమార్
# ‘కేసరి 2’ ట్రైలర్




బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘కేసరి చాప్టర్ 2’ అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ జలియన్ వాలాబాగ్ అనేది ట్యాగ్‌లైన్. మాధవన్, రెజీనా కసాండ్రా, అనన్య పాండే కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు కరణ్ సింగ్ త్యాగీ దర్శకత్వం వహిస్తుండగా.. ధర్మ ప్రోడక్షన్ బ్యానర్‌పై కరణ్ జోహార్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం.భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో అత్యంత దురదృష్టమైన, హేయమైన సంఘటనగా నిలిచిపోయిన ఘటనలలో జలియన్ వాలాబాగ్ ఉదాంతం ఒకటి. బ్రిటిష్ పాలకుల దుశ్చర్యకు వందలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ ఘటనకు సంబంధించి ఉదాంతం జరిగిన తర్వాత పరిణమాలకు సంబంధించి ఈ సినిమా రాబోతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్ధమవుతుంది. వైశాఖీ ఉత్సవం సందర్భంగా వేలాది మంది ప్రజలు 1919 ఏప్రిల్ 13న అమృతసర్‌లోని జలియన్ వాలాబాగ్‌కు చేరుకున్నారు. ఇదే ఉత్సవాల్లో నాటి బ్రిటిష్ ప్రభుత్వం తీసుకొచ్చిన రౌలత్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ జాతీయోద్యమకారులు సైతం పాల్గొన్నారు. ఇందులో భాగంగా డాక్టర్ సైఫుద్దీన్ కిచ్లూ, సత్యాపాల్‌ను అరెస్ట్ చేసి, దేశ బహిష్కరణ విధించడాన్ని ఖండిస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు నిర్వహించారు. పంజాబ్‌లో యుద్ధ చట్టాన్ని అమలు చేసి, శాంతిభద్రతల బాధ్యతను బ్రిగేడియర్ జనరల్ డయ్యర్‌కు అప్పగించింది. ఆందోళనలు ఇంకా ఆగలేదు. రౌలాట్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, తమ నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 13 న అమృత్సర్‌లోని జలియన్ వాలా బాగ్‌లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 25 నుంచి 30 వేల మంది హాజరయ్యారు. జనరల్ డయ్యర్ తన దళాలతో అక్కడికి వచ్చి నిరాయుధ ప్రజలపై కాల్పులు జరుపుతానంటూ బెదిరించాడు. దాంతో అక్కడ గందరగోళం నెలకొన్నది. ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకోవటానికి పరుగెత్తటం ప్రారంభించారు. చాలా మంది తోటలోని బావిలోకి దూకారు. కాల్పులు సుమారు 10 నిమిషాలు కొనసాగాయి. ఇందులో వేయికి పైగా జనం మరణించారు. 2000 మందికి పైగా గాయపడ్డారు.

# నాని ది ప్యారడైజ్‌పై రూమర్స్..
## జోకర్లు అంటూ ఘాటు స్పందన




నేచురల్ స్టార్ నాని ఇప్పుడు మంచి ఫామ్‌లో ఉన్నాడు. నటుడిగా నిర్మాతగా మంచి విజయాలు అందుకుంటున్నాడు. ఇటీవల నాని నిర్మించిన కోర్ట్ చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక ప్రస్తుతం హిట్ 3, ది ప్యారడైజ్ అనే చిత్రాలు చేస్తున్నాడు. ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ మూవీగా ది ప్యారడైజ్– రా స్టేట్‌మెంట్ మూవీ తెరకెక్కుతుండగా, ఈ మూవీ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ గ్రిప్పింగ్ టీజర్ రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్ సంపాదించి, తెలుగు సినిమా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిధిని రీడిఫైన్ చేసింది .మార్చి 26, 2026న ది ప్యారడైజ్ తెరపైకి రానుంది. వార్ బ్యాక్‌డ్రాప్‌లో మూవీ ఉంటుందని అర్ధమవుతుంది.పోస్టర్‌లో తుపాకీని పట్టుకుని ఉన్న నానిని చూసి ఫ్యాన్స్ థ్రిల్ అయిపోయారు. చిత్రం ఫ్యాన్స్‌కి కనుల పండుగగా ఉంటుందని ముచ్చటించుకుంటున్నారు. . ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని అత్యున్నత స్థాయి నిర్మాణ విలువలతో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఇంగ్లీష్, స్పానిష్ సహా 8 భాషలలో విడుదల కానుంది. ఈ చిత్రం పై పలు షాకింగ్ పుకార్లు వినిపించడం మొదలయ్యాయి. పలు రూమర్స్ వైరల్ చేస్తున్న నేపథ్యంలో మేకర్స్ నుంచే ఊహించని ఘాటు రిప్లై వచ్చింది. తమ సినిమాపై ఇలా వార్తలు స్ప్రెడ్ చేస్తున్న జోకర్స్ అందరికీ సమాధానం తమ సినిమా తోనే చెప్తామని అంటున్నారు. అలాగే సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారు అందరికీ కూడా సమయం దగ్గరలోనే ఉంది అన్నట్టు వార్నింగ్ ఇస్తున్నారు. ఇక తమ సినిమా టాలీవుడ్ లోనే ఒక గ్రేటెస్ట్ సినిమా కాబోతోంది. అన్ని విభాగాల్లో టెక్నీషియన్స్ ప్రాణం పెట్టి పని చేస్తున్నారు. మేము ఈ ప్రౌడ్ సినిమా చేస్తున్నాము అంటూ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం అని ది ప్యారడైజ్ టీం చెప్పుకొచ్చింది. అయితే ది ప్యారడైజ్ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుందని వార్తలు వస్తున్నాయి. మొదటి భాగం వచ్చే ఏడాది మార్చి 26న, రెండో పార్ట్ ఆ తర్వాత రిలీజ్ అవుతుందని టాక్. ఫుల్ యాక్షన్ చిత్రంగా తెరకెక్కుతుంది. ఈ సినిమా తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ, బెంగాలీ భాషలతో పాటు ఇంగ్లిష్, స్పానిష్ లాంటి విదేశీ భాషల్లోనూ ఒకేసారి విడుదల కానుంది. సికింద్రాబాద్ నేపథ్యంలో సాగే కథ ఇది.

# దిల్‌రాజు 60వ సినిమా



అగ్ర నిర్మాత దిల్‌రాజు సారథ్యంలోని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్‌కు సంబంధించిన 60వ సినిమా ప్రకటన బుధవారం వెలువడింది. ఆశిష్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం ద్వారా ఆదిత్యరావు గంగాసాని దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. దిల్‌రాజు, శిరీష్ నిర్మాతలు. ‘హైదరాబాద్ పాతబస్తీ నేపథ్యంలో నడిచే కథ ఇది. హీరో ఆశిష్ అక్కడి స్థానిక యువకుడిగా కనిపిస్తాడు. ఓల్డ్‌సిటీ తాలూకు రగ్గడ్, ఇంటెన్స్ వాతావరణాన్ని ఈ సినిమాలో చూపించబోతున్నాం. గత చిత్రాలకు భిన్నంగా ఆశిష్ పూర్తి మేకోవర్‌తో కనిపిస్తాడు. ఈ సినిమా కోసం న్యూటాలెంట్‌ను ఆహ్వానిస్తున్నాం. హైదరాబాద్ లోకల్ యాసలో సహజంగా, స్పష్టంగా మాట్లాడేవారి కోసం కాస్టింగ్ కాల్‌ని అనౌన్స్ చేస్తున్నాం. అన్ని వయసుల వారికి ప్రాధాన్యం ఉంటుంది’ అని మేకర్స్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

## ట్రాఫికింగ్ మహిళలతో శృంగారం..
# నటుడు జీన్ క్లాడ్ వాన్‌డమేపై కేసు

న్యూఢిల్లీ: హాలీవుడ్ నటుడు జీన్ క్లాడ్ వాన్‌డమే చిక్కుల్లో పడ్డాడు. 64 ఏళ్ల ఆ స్టార్‌పై రొమేనియాలో క్రిమినల్ కేసు నమోదు అయ్యింది. ట్రాఫికింగ్‌కు గురైన మహిళలతో లైంగిక సంబంధాలు పెట్టుకున్నట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. మోరెల్ బోలియా అనే క్రిమినల్ నెట్వర్క్ నుంచి స్ట్రీట్ ఫైటర్ ఫిల్మ్ హీరో వాన్‌డమే అయిదుగురు ఆడవాళ్లను గిఫ్ట్‌గా పొందినట్లు తెలుస్తోంది. డైరెక్టరేట్ ఫర్ ఇన్వెస్టిగేటింగ్ ఆర్గనైజ్డ్ క్రైం అండ్ టెర్రరిజం(డీఐఐసీఓటీ) వద్ద నటుడు వాన్‌డమేపై రొమేనియా అధికారులు ఫిర్యాదు చేశారు. హ్యూమన్ ట్రాఫికింగ్‌కు గురైన మహిళలను హీరో వాన్‌డమే గిఫ్ట్‌గా పొందినట్లు అధికారులు ఆరోపించారు.కేన్స్‌లో వాన్డమే ఆర్గనైజ్ చేసిన ఈవెంట్‌లోఈ విషయం తెలిసింది. ఆ నటుడుకు వ్యతిరేకంగా ఓ మహిళ ఫిర్యాదు నమోదు చేసింది. దీంతో డీఐఐసీఓటీ ఈ కేసును విచారిస్తున్నది. ట్రాఫికింగ్‌కు గురైన మహిళలను అమానవీయంగా వాడుకున్నట్లు అటార్నీ ఆడ్రియన్ కుకులిస్ తెలిపారు. ట్రాఫికింగ్‌తో లింకున్న కేసులో అనేక మంది రొమేనియన్లపై విచారణ జరుగుతున్నట్లు చెప్పారు. ఆ దేశంలో నమోదు అయిన రెండవ హై ప్రొఫైల్ కేసు ఇది.

ఆంద్రూ, ట్రిస్టన్ టాటే కూడా ఇటీవల సెక్స్ ట్రాఫికింగ్ ఆరోపణలు ఎదుర్కొన్నారు.జీన్ క్లాడ్ వాన్‌డమే.. బెల్జియం దేశానికి చెందిన మార్షల్ ఆర్టిస్టు, నటుడు, నిర్మాత. అనేక చిత్రాలను తీశాడతను. వాన్‌డమే అంటే యాక్షన్‌కు పెట్టింది పేరు. బ్లడ్‌స్పోర్ట్(1998), కిక్‌బాక్సర్(1989), యునివర్సల్ సోల్జర్(1992) చిత్రాలో కీలకమైన పాత్రలను పోషించాడు. 1960లో బెల్జియంలో జన్మించాడతను. కరాటే, కిక్‌బాక్సింగ్‌లో అతను శిక్షణ పొందాడు. ఆ తర్వాత 1980 దశకంలో హాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చాడు. ద మసెల్స్ ఫ్రమ్ బ్రసెల్స్ అన్న నిక్‌నేమ్ అతనికి ఉంది. 1990 దశకంలో ప్రధాన హీరోగా అనేక చిత్రాల్లో నటించాడు. మాదక ద్రవ్యాలు వాడినట్లు అతనిపై కేసులు ఉన్నాయి. కొకైన్‌కు బానిసయ్యాడు. డ్రంక్ డ్రైవింగ్, గృహహింస కేసులో అతన్ని అరెస్టు చేశారు. టీనేజర్‌గా అతను కరాటేలో ఎన్నో రికార్డులు నెలకొల్పాడు. 44 విజయాలు నమోదు చేశాడు. బెల్జియం కరాటే జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. 1979లో ఆ జట్టు యురోపియన్ కరాటే చాంపియన్‌షిప్ నెగ్గింది.

## రాజ్యాంగ పరిరక్షణకు

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి

**- కాంగ్రెస్ పార్టీ పట్టణ శ్రేణులు**

**-విలీన గ్రామమైన అనుపురం 5, 6 వార్డులలో నాయకుల పాదయాత్ర**




**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ విలీన గ్రామమైన అనుపురంలోని 5,6 వార్డులలో " జై బాపు..! జై భీమ్..!! జై సంవిధాన్..!!! లో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి అవేజ్,వేములవాడ ఇంఛార్జి చంద్రకళ మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నాయని, రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటేనని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం తెలంగాణ అధికారంలోకి వచ్చిన 15 మాసాల్లోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదే అని అన్నారు. ప్రతి పేదవాడికి అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని,అది కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే సాధ్యమని వారన్నారు. ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అని,రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ప్రజలను వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరం రాకేష్, పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కూరగాయల కొమురయ్య, చిలువేరి శ్రీనివాస్,బొజ్జ భారతి,నాగుల విష్ణు అన్నారం శ్రీనివాస్,పీర్ మహ్మద్,నాగుల రాము,పుల్కం రాజు,ముప్పిడి శ్రీధర్,కోయల్కార్ మస్తాన్, అరుణ్ తేజ చారి,అంబాటి చందు,కొలకాని రాజు, అప్పనపల్లి నరేష్,కొక్కుల బాలు,నేరెళ్ల శ్రీధర్,షాహిద్, మైలారం రాము,కుమ్మరి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం పెంచుతూ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడం హర్షణీయం

**- మంత్రులతో కలిసి అగ్రనేతలకు కృతజ్ఞతలు తెలిపిన ఆది శ్రీనివాస్**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రం లోని బీసీలకు రాజకీయ,విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర శాసన సభలో చట్టబద్ధత కల్పించడం హర్షణీయమని హర్షం వ్యక్తం చేస్తూ ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ



అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీసీ ఎంపీలతో కలిసి గురువారం వేములవాడ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలసి యావత్ బీసీ సామాజికవర్గం ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## హైదరాబాద్ లో కురిసిన భారీ వర్షాల పై జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలి - మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉపరితల ఆవర్తన ప్రభావంతో హైదరాబాద్ లో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. జీహెచ్ ఎంసీ పరిధిలోని ఆరు జోన లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎర్రమంజిల్ ప్రాంతంలో చెట్టు కూలడంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా డీఆర్ఎఫ్ ,జీహెచ్ఎంసీ ఐఆర్టి టీమ్స్ వాటిని క్లియర్ చేస్తుందని పేర్కొన్నారు. సెక్రటేరియట్ , రాజ్ భవన్ రోడ్ , మసబ్ ట్యాంక్ పరిసర ప్రాంతాలతో పాటు నగరంలో ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వెంట వెంటనే నీటిని తొలగించాలని ఆదేశించారు. ప్రధాన రోడ్ల పై వరద ప్రభావం వల్ల రోడ్ల పై ట్రాఫిక్ ఏర్పడిందని అరగంట లోపు వాటర్ క్లియర్ చేస్తామని అధికారులు తెలిపారు. డ్రైనేజీ పొంగిపొర్లకుండా జెట్టింగ్ మిషన్స్ ద్వారా అరికడుతున్నాయి. పోలీస్ , జీహెచ్ఎంసీ , వాటర్ బోర్డు ,విద్యుత్ అధికారులు సమన్వయం చేసుకొని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.

## అధునాతన అంబులెన్స్‌కు చెక్కును కలెక్టరు విజయ క్రిష్ణన్ కు అందజేసిన ఎన్టిపిసి సింహాద్రి ప్రతినిధులు



**అనకాపల్లి( ప్రశ్న న్యూస్)** ఎన్ టి పి సి సింహాద్రి కార్పొరేట్ సామాజి భాధ్యత సి ఎస్ ఆర్ క్రింద అనకాపల్లి జిల్లా లోని నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి కి అధునాతన లైఫ్ సేవింగ్ అంబులెన్సు అందించడం కోసం 35. లక్షల రూపాయల కార్పొరేట్ సామాజి భాధ్యత నిధులను విడుదల చేసింది. ఈ రూ.35,00,000/- (ముప్పై ఐదు లక్షల రూపాయలు) చెక్కును ఎన్టిపిసి సింహాద్రి అధికారులు కలెక్టరు విజయ క్రిష్ణన్ ను కలెక్టరేట్ చాంబరు లో కలిసి అందజేసారు.ఈ కార్యక్రమంలో సమీర్ శర్మ ఇ.డి.-సింహాద్రి, ప్రసేన్జిత్ పాల్ ఇ.డి. న్యూక్లియర్ ఎనర్జీ, బి.బి. పాత్ర హెచ్ ఒ హెచ్ ఆర్. , కె. ప్రకాశరావు మేనేజర్ సి ఎస్ ఆర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో 5,840 మెగావాట్ల సామర్థ్యంతో 8 సూపర్ క్రిటికల్ యూనిట్లు

**- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



దిల్లీ (ప్రశ్న న్యూస్)విద్యుత్ ఉత్పత్తి అనధికారిత కార్యకలాపం కాబట్టి విద్యుత్ కేంద్రాల ప్రమోటర్లు తగిన సాంకేతికతలను స్వతంత్రంగా ఎంపిక చేసుకోవచ్చని అయితే మినిస్ట్రీ ఆఫ్ పవర్ పాత సబ్-క్రిటికల్ యూనిట్లకు బదులుగా అధిక సామర్థ్యం గల సూపర్ క్రిటికల్, ఆల్ట్రా సూపర్ క్రిటికల్ యూనిట్ల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ తెలిపారు. 2025 మార్చి 28 నాటికి భారతదేశంలో 98 సూపర్ క్రిటికల్ యూనిట్లు (68,070 మెగావాట్లు) మరియు 8 ఆల్ట్రా సూపర్ క్రిటికల్ యూనిట్లు (5,560 మెగావాట్లు) ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్‌లో 5,840 మెగా సామర్థ్యంతో 8 సూపర్ క్రిటికల్ యూనిట్లు ఉన్నాయని కేంద్రమంత్రి బదులిచ్చారు.గత ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో థర్మల్ పవర్ ప్లాంట్ల ఇంధన సామర్థ్యాన్ని, ఉత్పత్తిని పెంచడానికి తీసుకున్న చర్యలపై పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ గురువారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.కేంద్ర విద్యుత్ అథారిటీ నివేదిక ప్రకారం 2022-23లో దేశవ్యాప్తంగా బొగ్గు మరియు లిగ్నైట్ ఆధారిత విద్యుత్ కేంద్రాల థర్మల్ సామర్థ్యం 35.02 శాతంగా నమోదైందని, 2018-19లో 35.62 శాతం, 2019-20లో 35.69 శాతం, 2020-2021లో 35.88 శాతం, 2021-22లో 35.11 శాతంగా ఉందని కేంద్రమంత్రి పేర్కొన్నారు.థర్మల్ విద్యుత్ కేంద్రాల సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు పీఏటీ పథకం అమలు చేయబడిందని, ఈ పథకం మూడు సంవత్సరాల వ్యవధిలో ఉత్పత్తి నిష్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉద్దేశించబడిందని, దేశవ్యాప్తంగా 184 గిగావాట్ల సామర్థ్యాన్ని కవర్ చేస్తుందని, ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 11.2 గిగావాట్లు ఉన్నాయని, ఈ కార్యక్రమం ద్వారా 7.73 మిలియన్ టన్నుల ఆయిల్ సమానమైన ఇంధన పొదుపు సాధించబడిందని, ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 0.146 మిలియన్ టన్నులు ఉన్నాయని కేంద్రమంత్రి తెలిపారు.

## ఆదివాసి ప్రాంతాల అభివృద్ధికి పీఎం - జేఏఎన్ఎంఏఎన్ అమలు

**- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



**దిల్లీ (ప్రశ్న న్యూస్)** గత ఐదేళ్లలో పీఎం- జేఏఎన్ఎంఏఎన్ పథకం అమలుకు విడుదల చేసిన నిధులు, లబ్ధిదారుల వివరాలపై పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి దుర్గాదాస్ గురువారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పీఎం జన్మన్ పథకాన్ని 2023 నవంబర్ 15న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారని, 18 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని 75 ప్రత్యేకంగా గుర్తింపు పొందిన ఆదివాసీ ప్రాంతాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఈ పథకం దోహదం చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రత్యేకంగా ఎటువంటి సర్వే చేపట్టలేదని, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో పీఎం గతి శక్తి మొబైల్ యాప్ ద్వారా జనాభా వివరాలు, గ్రామాల మౌలిక వసతుల లోపాలను గుర్తించేందుకు డేటా సేకరించారని, 2025 ఫిబ్రవరి 28 నాటికి ఏపీలో 4,93,932 ఆదివాసి జనాభా నమోదైనట్లు కేంద్ర మంత్రి తెలిపారు.పీఎం-జేఏఎన్ఎంఏఎన్ లక్ష్యాలను 9 కేంద్ర మంత్రిత్వ శాఖలు 11 విభిన్న కార్యక్రమాలు అమలు చేయాలని నిర్ణయించిందని, ఈ పథకంలో భాగంగా పక్కా గృహాలు, అనుసంధాన రహదారులు, సంచార వైద్య కేంద్రాలు, తాగునీటి సరఫరా, అంగన్వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, మొబైల్ టవర్లు, సౌరశక్తి పథకాలు, బహుళ ప్రయోజన కేంద్రాల నిర్మాణం వంటి ప్రాజెక్టులను అమలు చేస్తున్నట్లు కేంద్రమంత్రి బదులిచ్చారు.ఆంధ్రప్రదేశ్ సహా అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారని. ప్రత్యేక శిబిరాల ద్వారా ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, జనధన్ ఖాతా వంటి ప్రాథమిక డాక్యుమెంట్లను తయారు చేయడంలో ఆదివాసీలకు సహాయం చేయడం జరిగిందని, తద్వారా పియం-ఆవాస్, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి వీలైందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

## రుణాలు మంజూరు చేసి ప్రజల అభ్యున్నతికి ఆర్థిక తోడ్పాటు అందించండి: కలెక్టర్ తమీమ్ అన్సారియా



**ప్రకాశం (ప్రశ్న న్యూస్)** కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, బిసి కార్పోరేషన్ అధికారులు, వివిధ బ్యాంకుల అధికారులతో సమావేశమై, బిసి కార్పోరేషన్ ద్వారా బిసి రెడ్డి, క్షత్రియ, కమ్మ, ఈబిసి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కాపు వర్గాలకు స్వయం ఉపాధి పథకాల కింద మంజూరు చేసిన వివిధ యూనిట్స్ గ్రౌండింగ్ పురోగతి పై సమీక్షించి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బిసి మరియు రెడ్డి, క్షత్రియ, కమ్మ, ఈబిసి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కాపు వర్గాలకు స్వయం ఉపాధి పథకాల కింద 1,864 యూనిట్స్ మంజూరుకు సంబంధించిన దరఖాస్తులను జిల్లా లోని వివిధ బ్యాంకులకు పంపడం జరిగిందన్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు ఈ నెల 9వ తేదీ లోపు సుమారు వెయ్యి యూనిట్స్ గ్రౌండింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, బ్యాంకర్లను ఆదేశించారు. ఈ నెల 11వ తేదీన జరిగే మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి రోజున సంబంధిత లబ్దిదారులకు యూనిట్స్ మంజూరు ఉత్తర్వులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, బిసి కార్పోరేషన్ అధికారులను ఆదేశించారు. బ్యాంకర్లు తమకు కేటాయించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేసిన ఆయా పేద వర్గాల ప్రజల అభ్యున్నతికి తమ వంతు సహకారం అందించాలన్నారు. ప్రతిబ్యాంకుకు ఇచ్చిన లక్ష్యాల మేరకు పథకాలు మంజూరు చేసి, గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని ఆదేశించారు.ఈ సమావేశంలో బిసి కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర రావు, ఎల్.డి.ఎం రమేష్, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించిన

# ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు( ప్రశ్న న్యూస్)శ్యామల నగర్ రవీంద్ర నగర్ లో ఈత కొలను స్విమ్మింగ్ పూల్ ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఇంచార్జి మేయర్ సజిల ప్రారంభించారు. గతంలో మరమ్మత్తులకు గురయ్యిన ఈ స్విమ్మింగ్ పూల్ ను సుమారు రూ 25 లక్షలతో అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చారు. ప్రధానంగా ఫిల్టర్ టాంక్లకు రిపేర్లు, టాయిలెట్ల నిర్మాణం, బిల్డింగ్ వెలుపల బయట రూ. 10 లక్షలతో అభివృద్ధి. చేశారు స్విమ్మింగ్ పూల్‌లో ప్రధాన స్విమ్మింగ్ పూల్‌కు కొత్త టైల్స్ ఫ్లోరింగ్, సీలింగ్ %ు% ఓవర్ స్లాబ్ ఫ్లోరింగ్‌కు మరమ్మతులు బిల్డింగ్ ఫ్రంట్ ఎలివేషన్‌కు పెయింటింగ్ రూ. 9.95 లక్షలతో పనులు.స్విమ్మింగ్ పూల్ ప్రాంగణానికి లైట్లు, మరుగుదొడ్లకు బ్యాలెన్స్ రిపేర్లు సైట్ యొక్క లెవలింగ్ కోసం రూ. 5.00 లక్షలతో పనులు చేపట్టటం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ శ్యామల నగర్ లోని రవీంద్ర నగర్ లో ఎన్టీఆర్ స్టేడియం స్విమ్మింగ్ పూల్ గతంలో అనేక రిపేర్ల కారణంగా వాడుకలో లేకుండా పోయింది. స్విమ్మింగ్ పూల్ ను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, స్థానిక కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్ లతో కలిసి పరిసిలించటం జరిగింది. ఈ స్విమ్మింగ్ పూల్ కు మరమ్మతులు చేసి వాడుకలోకి తీసుకొని రావాలని నిశ్చయించుకోవటం జరిగింది. ఇందులో భాగంగా నేడు అతి స్వల్ప కాలంలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చాము. ప్రజలకు అవసరమయ్యే అన్ని వనరులను సమకూర్చటం కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుంది అని అన్నారు. జగన్ రెడ్డి సైకో అనే బిరుదును ఇంకా తొలగించుకోలేదు. ఈ కార్యక్రమంలో దానియేలు, వేమా విజయ్ కాంత్, వై సుబ్రహ్మణ్యం, నాగ భూషణం, జెట్టి బాజీ బాబు, దామనచెర్ల శ్రీనివాస్, గూడపాటి రమేశ్, శివ జ్యోతి, ఓంకార్ నాయుడు, లాల్ వజీర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్లోని ఆంజనేయపేట నందు తిరుపతమ్మ తల్లి దేవస్థానం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదానము నిర్వహించారు.

# మహిళా లక్షాధికారి కావాలి

**- కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**



**పార్వతీపురం(ప్రశ్న న్యూస్)** జిల్లాలోని స్వయం సహాయక బృందాల్లోని ప్రతి మహిళ లక్షాధికారి కావాలని, ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఏపీడీలు, ఏపీఎంలను ఆదేశించారు. జిల్లాలో దాదాపు 2 లక్షల 30 వేల మంది మహిళా సభ్యులు ఉండగా, వారిలో సగానికి పైగా లక్ష లోపు వార్షికాదాయం ఉందని అన్నారు. అటువంటి వారిని గుర్తించి, వారితో అనుకూలంగా ఉండే వ్యాపారాలను చేపట్టి ప్రతి మహిళను లక్షాధికారునిగా తీర్చిదిద్దాలని అన్నారు. ఇందుకు ఎస్.హెచ్.జీ నిదులే కాకుండా డీఆర్డిఏ వెలుగు సంస్థల నుంచి సహకారం పొందవచ్చన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళా వ్యాపారవేత్త రావాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, అందుకు తగిన కార్యాచరణ ప్రణాళికలు ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ ఆర్థిక సం.లో ఎంత మంది లక్షాధికారులు, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దదానికి అవకాశం ఉందో ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. అందులో ప్రతి నెలా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఆ దిశగా ప్రగతిని కనబరచాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉపాధి హామీలో చెరువు గట్లపై కొబ్బరి, పనస వంటి మొక్కల పెంపకం చేసుకునేందుకు వీలుందని, ఫలసాయం నుంచి వచ్చే ఆదాయాన్ని మహిళలు ఆర్జించవచ్చని అన్నారు. గ్రామ పంచాయతీ చెరువుల్లో చేపల పెంపకం చేపట్టవచ్చని, తద్వారా చెరువులు బాగుపడటంతో పాటు మత్స్యసంపద వలన అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. గ్రామాల్లో సామాజిక మరుగుదొడ్ల నిర్వహణను ఆసక్తి ఉన్న మహిళలతో రుసుమును వసూలు చేస్తూ నిర్వహించుకునే సౌలభ్యం ఉందన్నారు. అలాగే పశు సంవర్ధక శాఖ ద్వారా గొర్రెలు, పశువులు, కోళ్ల పెంపకంతో అధిక ఆదాయం లభించగలదని కలెక్టర్ గుర్తుచేశారు. జీడి, పసుపు పంటల సాగుతో అధిక ఆదాయం వస్తుందని, జీడి పరిశ్రమకు అవసరమైన జీడి పిక్కలు కొనుగోలు, గిరి బజారు ద్వారా మహిళలు తయారు చేసిన వస్త్ర, ఇతర సామాగ్రి విక్రయాలు చేపట్టవచ్చని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - వెలుగు పథక సంచాలకులు సుధారాణి, వై.సత్యంనాయుడు, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డా. ఎస్.మన్మథరావు, ఐటీడీఏ ఏపీఓ మురళిమోహన్, ఏపీడీలు, ఏపీఎంలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలప బహిరంగ విక్రయం



పార్వతీపురం (ప్రశ్న న్యూస్) మన్యం జిల్లాలోని సాలూరు ప్రభుత్వ వెదురు విక్రయ డిపోలో 2025-26 సంవత్సరానికి గాను టేకు, నాన్ టేకు కలప, వెదురు అమ్మకానికి సిద్దంగా ఉన్నాయని జిల్లా అటవీ శాఖ అధికారి జీ.ఏ.పి.ప్రసూన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదట, రెండవ వేలం ప్రతిపాదించిన తేదిలలో కలప విక్రయించడం జరుగుతుందన్నారు. కలప, వెదురు మొదటి వేలాన్నిఏప్రిల్, మే, జూన్, జూలై, సెప్టెంబర్, అక్టోబర్, డిసెంబరు, వచ్చే జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో 9వ తేదీన, ఆగస్టు 11న, నవంబర్ 10వ తేదీన.రెండవ వేలం ఏప్రిల్, మే, జూన్, నవంబర్, డిసెంబర్, వచ్చే ఫిబ్రవరి నెలల్లో 21వ తేదీన., జనవరిలో 22వ తేదీన, మార్చిలో 20వ తేదీన కలప, వెదురును సాలూరు ప్రభుత్వ కలప సేల్ డిపోలో విక్రయించడ%శీ% జరుగుతుందని అన్నారు. వేలం పాటలో ఆసక్తిగల వారు పాల్గొనాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సీతాఫలమండిలో లంచాలు పెట్టాలి

# అక్రమ నిర్మాణాలు కట్టాలి

- కాసులు దండుకుంటున్న కార్పొరేటర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు
- ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలతో నిండిపోతున్న సీతాఫలమండి డివిజన్
- చైన్ మెన్, సెక్షన్ ఆఫీసర్, ఏసిపి, డిప్యూటీ కమిషనర్ల పూర్తి సహకారం
- డిప్యూటీ కమిషనర్ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోరు ఎందుకో
- ఏసీ గదులకే పరిమితమైన జిహెచ్ఎంసి కమిషనర్, సిసిపి
- జిహెచ్ఎంసిని భ్రష్టు పట్టిస్తున్న సిబ్బంది, అధికారులు పట్టించుకోని పాలకులు





**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసి లో అవినీతి అధికారులు, అవినీతి సిబ్బంది ఏకమై ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న పట్టించుకునే నాధుడు లేకుండా పోయాడు. ప్రభుత్వ కార్యాలయాలలో ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలు తాండవం చేస్తున్నాయి. వాటిని కట్టడి చేయవలసిన విజిలెన్స్, ఏసీబీ విభాగాలు సైతం నిమ్మకు నీరు ఎత్తైనట్లు వ్యవహరించడంతో మాకేమి అడ్డు అన్నట్లుగా మారింది పరిస్థితి. విజిలెన్స్, ఏసీబీ అధికారులు పత్రికలో వచ్చిన కథనాలపై ఆరా తీసిన ప్రభుత్వ ఆదాయం కోట్ల అక్రమ సొమ్ము పక్క దారి పోకుండా కట్టడి చేయవచ్చు మరి ఈ అధికారులకు పత్రికలు చూసే అలవాటు లేదా చూసిన స్పందించాలన్న బాధ్యత లేదా అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. జిహెచ్ఎంసి పరిధిలో అవినీతి అక్రమాలకు అంతం లేకుండా పోయింది. చైన్ మెన్ కోట్లకు పడగలెత్తారు అంటే ఎంత భారీ స్థాయిలో అవినీతి జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు పత్రికలో కథనాలు వచ్చిన విజిలెన్స్ అధికారులు వచ్చి విచారణ చేసి కావలసిన నైవేద్యం తీసుకొని అవినీతి అక్రమాలను పెంచి పోషిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక జిహెచ్ఎంసి పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగమునందు అనేక అవినీతి అక్రమాలు కండ్లముంగటే కనిపిస్తున్న పట్టించుకునే నాధుడు లేడు పాలకులు పట్టించుకోని పరిస్థితిని చక్కబెట్టే పద్ధతి ఎప్పుడో మర్చిపోయారు. అందుకోసమే రోజురోజుకు లంచానికి మంచమన్న చందా సంగ పరిస్థితి మారిపోయింది.

### సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అవినీతి అక్రమాలదే జోరు

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అవినీతి అక్రమాలు రాజమేలుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవలసిన డిప్యూటీ కమిషనర్ మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులను ఏదైనా వివరణ అడుగుతే హరిచంద్రునికి తమ్ముడు లేదా అన్న అన్నట్లు సమాధానాలు చెబుతారు. అసలు అవినీతి అంటే వాళ్ల డిక్షనరీలో లేదన్నట్లు మాట్లాడతారు కానీ మరి వాళ్ళ పరిధిలో అక్రమ నిర్మాణాలు, అవినీతి, అక్రమాలు భారీగా జరుగుతున్నాయి. బాధ్యతారహిత్యం, ఉద్యోగం పట్ల నిర్లక్ష్యం చేస్తున్న సిబ్బందిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తే ఒక్క అధికారికి కూడా సమాధానం చెప్పే దమ్ము ధైర్యం చిత్తశుద్ధి ఉందా.? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు పుట్టినిల్లుగా మారిన సీతాఫలమండి డివిజన్లో టిఆర్టి క్వాటర్స్ లోని పక్కింటి నెంబర్ 39, 40 భారీ అక్రమ నిర్మాణం జరుగుతోంది. దానికి తోడు పక్కింటి నెంబర్ 12-10%-%335 /7/1 ఎ,బి భారీ అక్రమ నిర్మాణం జరుగుతుంటే అధికారులు ఇప్పటివరకు నోటీసులు జారీచేసి కూల్చివేతలు చేయకపోవడం వెనక భారీగా లంచాలు అందాయని అందుకోసమే టౌన్ ప్లానింగ్ ఏసీపి బాల శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్, చైన్ మెన్ లు మౌనం వహిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చాలావరకు నోటీసులు జారీ చేసిన ఇప్పటివరకు కూల్చివేతలు చేయకుండా అధికారులు మౌనంగా ఉండడం అందుకోసమేనని ఉన్నత అధికారులు సైతం పట్టించుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రజావాణిలో ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాధుడే లేడని ప్రజావాణిలో ఫిర్యాదులకు పని ముగిసిందని తప్పుడు మెసేజ్లు ఇవ్వడం అవినీతి అధికారులకు పరిపాటిగా మారింది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు పరిగణంలోకి తీసుకోకపోవడానికి కారణం వాళ్లకు సైతం వాటాలు అందుతున్నాయని నగరవాసులు ఆరోపిస్తున్నారు. ఉన్నత అధికారులు ఉన్నత చదువులు చదివి ఉన్నత పదవుల్లో ఉంటూ అవినీతికి పాల్పడడం సిగ్గుచేటని సంఘసంస్కర్తలు మండిపడుతున్నారు.

అయిన జిహెచ్ఎంసిలో లంచాలు ఇస్తే రోడ్డును కూడా కబ్జా చేయొచ్చు అన్నది అందరికీ తెలిసిన విషయమే దాన్ని కట్టడి చేసే దమ్ము ధైర్యం ఇటు ఉన్నత అధికారులకు కానీ అటు పాలకులుకు కానీ లేకపోవడం ప్రజల కర్మగా భావించవచ్చు. ఎన్నికల ముందు ఊకదంపుడు మాటలు చెప్పి అధికారం వచ్చిన తర్వాత అవినీతికి పాల్పడే నేటి ప్రజా ప్రతినిధులు ఇక ప్రజల సమస్యలను అవినీతి అక్రమాలను ఎలా కట్టడి చేస్తారు. వాళ్లకు ఎంత వచ్చింది ఎంత భారీగా సంపాదించామన్నదే వాళ్ళ లక్ష్యంగా చేసుకున్నారు. ప్రజల అవసరాలు సమస్యలు వాళ్లకు ఏరోజు పట్టావనేది బహిరంగ రహస్యమే.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో పైసా వసూల్

- పట్టించుకునే వారేవరు,డాక్టర్ల బూతు మాటలు,నిర్లక్ష్యపు వైద్యము - ప్రభుత్వం కోట్లు ఖర్చు పెడుతున్న పేదలకు అందని సరైన వైద్యం
- వైద్యశాఖ మంత్రి ప్రభుత్వ ఆసుపత్రులను గాడిలో పెట్టేనా.? గత పాలకులవలే చేతులెత్తేసేనా.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నేటి కాలంలో ఖరీదైనది అంటే విద్య.. వైద్యమే. ప్రస్తుతం విద్య, వైద్యం అనేవి పేదవాడికి అందని ద్రాక్షగా మార్చేశారు పాలకులు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం ఉచితమని.. వెళితే.. పప్పులో కలేసినట్టే అవుతోంది. కాసుల వర్షం కురిపిస్తేనే.. జీవితమన్నట్టుగా ఉంది. నిజానికి చెప్పాలంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం వృద్ధి చెందింది. కొంతమంది డాక్టర్ల ప్రేమాగా పలుకరిస్తున్నప్పటికీ కిందిస్థాయి డాక్టర్లు, ఉద్యోగులు మాత్రం రోగులనే కాదు, రోగితో పాటు ఉంటున్న సహచరులను కూడా తీవ్ర ఇబ్బందికి గురి చేస్తున్నారు. రోగి ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి ఇంటికి చేరే వరకు ఉద్యోగులకు పైసలు రోజు వారిగా కట్టాల్సిందే.. గేట్? దగ్గర వాచ్? మెన్? దగ్గర నుంచి వార్డు తూడ్చుడానికి, ఉడ్వాడానికి వచ్చిన వారితో పాటు రోగికి సహాయం చేయడానికి వీల్ చేర్లో తీసుకెళ్లే వ్యక్తి వరకు వరుసగా డబ్బులు(లంచాలు) పంచుకుంటూ పోవాలి. గతిలేకో.. వేరే ఊరునుంచి తప్పని పరిస్థితుల్లో వచ్చి జాయిన్? అయిన వారు ఉంటే వాళ్లు ఇక చుక్కలు చూడాల్సిందే... అలాంటి పప్పులేమి ఉడకవు ఈ రోజువి రేపటివి కలిపి ఇస్తావా రేపు చెప్పు అంటూ ఏదో వారికి బాకీ ఉన్నట్టుగానే అడుగుతున్నారు సిబ్బంది. అలా కూడా ఇవ్వలేదంటే ఇక వారు అసుపత్రిలో ఉన్నంత కాలం కత్తి మీద సాములా ఉండాల్సిందే.. వారికి ఏ అవసరం వచ్చిన పట్టించుకోరు. డాక్టర్? చూసి వెళ్లిన, డాక్టర్? చెప్పినా వేరే వారు ఉన్నారు సార్? వాళ్లకి అయ్యాక వీళ్లని తీసుకువస్తామని సునితంగా డాక్టర్? కి చెప్పి పెషేంట్? ఏ పరిస్థితిలో ఉన్నా వాళ్లు అసలు పట్టించుకోరు తప్పించుకుంటున్నారు. ఇలా ఎన్ని రోజులుంటే అన్ని రోజులు అందరికీ డబ్బులు పంచుకుంటూ పోవాలంటే ఎలా అని రోగులు,రోగి సహచరులు లబోదిబో మంటున్నారు. వారు అడిగినంతా ఇచ్చామో ప్రేమను పంచుతున్నారు. ఒకవేళ లేవని చెబితే, మీరు ఎలా బయటికి వెళ్తారో నేను చూస్తానని దర్జాగా బెదిరింపులకు పాల్పడుతున్నారు.



ఒక్కోసారి కాళ్లు పట్టుకున్నా జాలి చూపించడం లేదని రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భార్య భర్తలు ఇద్దరే ఉన్న అది ముసలి వారైన సరే వారికి మాత్రం పైసా ఇవ్వాల్సిందే, లేదంటే, అంతే సంగతులు. ఇలా చాలా ప్రభుత్వ ఆసుపత్రులు ముఖ్యంగా గాంధీ, ఉస్మానియా వంటి పెద్ద ఆసుపత్రుల్లో సైతం రోగులను, రోగి బంధువులను, సిబ్బంది పీక్కుతింటున్నారు. దీనిపై డాక్టర్లు, ఆర్ఎంవోలు, సూపరిండెంట్ లు దృష్టి పెట్టడం లేదు. దానితో సిబ్బంది రెచ్చిపోయి రోగులనుండి డబ్బులు వసూలు చేసే దందాను ప్రారంభించారు. పేరుకు ప్రభుత్వ ఆసుపత్రులు నిర్వహణలో మాత్రం పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుంది. అందులో భాగంగా సిబ్బంది కొరత అంటూ ఒక పక్క, ఉన్న సిబ్బంది డ్యూటీ చేయకుండానే నెలనెల జీతం తీసుకుంటూ రోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉన్న కొంతమంది సిబ్బంది డబ్బులు ఇస్తే తప్ప రోగులకు సహాయపడడం లేదు ఇలా ప్రభుత్వ ఆసుపత్రులలో పరిస్థితి రోజురోజుకు దిగ జారిపోతుంది. ఇప్పటికైన ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న డాక్టర్లు, సిబ్బందిపై కఠిన నియమ నిబంధనలు పెట్టి ప్రజలకు మంచి వైద్యం అందే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ముక్కంటీశ్వరుని దర్శించుకున్న

# హీరోయిన్ పూజా హెగ్డే



**శ్రీ కాళహస్తి(ప్రశ్న న్యూస్)** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి తెలుగు సినిమా హీరోయిన్ పూజా హెగ్డే కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు వారిని ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు.అనంతరం ఆలయ అధికారులు వేద ఆశీర్వచనం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ ఏపీఆర్ఓ రవి ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఐవైసి జిల్లా చీకటి కార్తీక్



**భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ పాల్గొన్నారు. వారి వెంట నియోజకవర్గ, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## టారిఫ్‌ల నుంచి రష్యా, ఉత్తర కొరియా దేశాలకు మినహాయింపు ఇచ్చిన ట్రంప్..



**న్యూ డిల్లీ (ప్రశ్న న్యూస్)** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పినట్లుగానే చేశారు. ఏప్రిల్ 2న భారత్ సహా ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలను ప్రకటించారు. ఒక్కో దేశానికి ఒక్కో టారిఫ్‌ను విధించారు. అత్యధికంగా కంబోడియా దిగుమతులపై 49 శాతం, భారత్‌పై 26 శాతం టారిఫ్‌ను వసూలు చేయనున్నట్లు ప్రకటించారు. అయితే, ఆయన పరస్పర సుంకాల ప్రకటన నుంచి కొన్ని దేశాలకు మినహాయింపు లభించింది.అందులో రష్యా తోపాటు ఉత్తర కొరియా బెలారస్, క్యూబా సహా పలు దేశాలు ఉన్నాయి. ఆయా దేశాలపై ఇప్పటికే పలు ఆంక్షలు ఉన్న నేపథ్యంలో ఈ సుంకాలు వర్తించవని వైట్‌హౌస్ వెల్లడించింది. ఇప్పటికే అమెరికా ఆంక్షలు ఉన్న ఇరాన్, సిరియా దేశాలు మాత్రం సుంకాల దెబ్బను ఎదుర్కోక తప్పలేదు. ఆయా దేశాలపై 10, 40 శాతం సుంకం విధిస్తున్నట్లు తాజాగా అధ్యక్షుడు ప్రకటించారు.కాగా, గురువారం వైట్‌హౌస్‌లోని రోజ్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌ల మోత మోగించారు. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని అధ్యక్షుడు తెలిపారు. అయితే, కనీసం 10 శాతం సుంకం చెల్లించాలని స్పష్టం చేశారు. ఇక అమెరికా ఉత్పత్తులపై అధిక సుంకాలు విధిస్తున్న ఇతర దేశాలపై మాత్రం.. ఆయా దేశాలు విధిస్తున్న సుంకాల్లో సగం మేర తాము విధిస్తున్నట్లు వెల్లడించారు. భారత్ తమ ఉత్పత్తులపై 52% సుంకం విధిస్తున్నందున, తాము 26% సుంకం విధిస్తున్నట్లు తెలిపారు. చైనాపై 34 శాతం, ఈయూపై 20 శాతం సుంకాలు విధించినట్లు తెలిపారు. కెనడా మెక్సికో దిగుమతుల పైనా సుంకాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. ఈక్రమంలోనే ఆయన తాజా ప్రకటనలో ఈ దేశాల ప్రస్తావన తేలేదు.

## పశ్చిమ బెంగాల్లో 25000 టీచర్ నియమకాలను రద్దు చేసిన సుప్రీంకోర్టు



**న్యూ ఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పశ్చిమ బెంగాల్లో 2016లో చేపట్టిన 25000 టీచర్ నియమకాలను సుప్రీంకోర్టు రద్దు చేసింది. భారత దేశ ఉన్నత న్యాయ స్థానంలో మమతా బెనర్జీ ప్రభుత్వానికి ఎదురు దెబ్బతగిలింది. 25000 వేల టీచింగ్ నాన్ టిచింగ్ సాఫ్ట్ నియామకాలను 2024లో కోల్‌కతా హైకోర్టు రద్దు చేసిన విషయం తెలిసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. హైకోర్టు తీర్పులో జోక్య చేసుకునేందుకు సరైన కారణాలు కనిపించడంలేదని పేర్కొంది. దీనికింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు తమ వేతనాన్ని తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తెలిపింది. టీచర్ల నియామక ప్రక్రియ అత్యంత కలుషితమైందని, కళంకమైనదని అభివర్ణించింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588